VISALANDHRA VIJAYAWADA PHONE NO 376

701662

విశాలాంధ్ర

... 6 పేజీలు 7 నయా పైసలు రిజిష్టర్డు నెం H-203

విజయవాడ] 28-2-1964 • శుక్రవారం [సంపుటి 13 సంచిక 330

రవి ఆర్టు థియేటర్సు (మద్రాసు) వారి
గౌరవ కన్నీరు
28-2-64 నంద్యాల
29-2-64 కావలి
2-3-64 ఏలూరుపాడు
4-3-64 నిలకలూరిపేట
6-3-64 మహబూబాబాద్
7-3-64 వరంగల్
8-3-64 హైద్రాబాద్
9-3-64 జనగాం (వరంగల్ జిల్లా)
13-3-64 బొంబాయి
సిద్దిపేట నిజామాబాద్ భువనగిరి తునికేదీలకై నిరీక్షించండి!!
వివరములకు రవి ఆర్టు థియేటర్సు 39/2 గోపాలరెడ్డిరోడ్ విజయవాడ-2

బెరికిన్ డెకాన్ పులస్
కంచి ధర్మవరం కాశ్మీర్
బెనారస్ పారన్ రకములు
పట్టు చీరలకు పేరొందిన
మెహర్ ఖాన్ షాపు

ప్రజల మానసిక స్థితికి నేటి సత్యాగ్రహం ప్రతిబింబం

శాసనసభలో శ్రీ సుందరయ్య హెచ్చరిక

హైద్రాబాద్ ఫిబ్రవరి 28

ప్రభుత్వ విధానాల ఎడల ప్రజలకున్న అసంతృప్తికి ప్రస్తుత సత్యాగ్రహం ప్రతిబింబమని దానిని గమనించి తనవిధానాలను మార్చుకోనిపక్షంలో ప్రజల ఆగ్రహపువెల్లువలో ప్రభుత్వం దానికి మద్దతు ఇచ్చేవారు కొట్టుకుపోగలరని బడ్జెట్‌పై ప్రసంగిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య నేడు హెచ్చరించారు

శాసనసభలో నేడు బడ్జెట్‌పై చర్చను శ్రీ సుందరయ్య ప్రారంభిస్తూ అదనపుశిస్తు రద్దుకు బంజర్ల పంపకానికి ప్రస్తుతం సాగుతున్న సత్యాగ్రహం అప్రతిహతంగా పురోగమిస్తున్నదని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎడం ప్రజలు ఎంత ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారో దీనివల్ల స్పష్టమవుతుందని ఈ సత్యాగ్రహం ప్రజాభిప్రాయానికి సూచిక అని అన్నారు

చిన్న రైతులఎడల పీడ ప్రజాస్వీకం ఎడల ప్రభుత్వం చూపుతున్న అలక్ష్యాన్ని శ్రీ సుందరయ్య నిశితంగా విమర్శించారు

ధరలు ఆకాశాన్నంటుతున్నప్పటికీ వాటిని ప్రభుత్వం అదుపులో పెట్టలేకపోవటం దారుణమని ఆయన విమర్శించారు నిత్యజీవితావసర వస్తువులధరల పట్టికను ఆయన సభవారికి చదివి వినిపించారు ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసుగెత్తి పోయారని శ్రీ సుందరయ్య అన్నారు

ప్రభుత్వోద్యోగులకు రు 5 కరువుభత్యాన్ని పెంచటాన్ని శ్రీ సుందరయ్య ప్రస్తావిస్తూ అది చాల స్వల్పమైనదని పేర్కొన్నారు

అంతకుముందు ముఖ్యమంత్రి తన ప్రకటనపై ముఖ్యమంత్రిగా ప్రకటన చేయవచ్చా లేదా అనేవిషయంపై కొద్దిసేపు చర్చజరిగింది [illegible] రెడ్డి రాజీనామాను ప్రభుత్వం అంగీకరించనచో గజెట్ ప్రకటనద్వారా సభకు తెలియపరచాలని ప్రభుత్వమే రాజీనామా ఇచ్చే పక్షంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు బడ్జెట్‌పై చర్చ జరగరాదని శ్రీ సుందరయ్య వాదించారు.

ముఖ్యమంత్రి ప్రకటన చేయవచ్చునని స్పీకర్ రూలింగ్ ఇవ్వగా శ్రీ సంజీవరెడ్డి 5 నేల మాటలు గల ప్రకటనను చదివారు

అదనపు భూమిశిస్తు విధింపు పలితంగా అదనంగా వస్తున్న ఆదాయం నాలుగుకోట్ల 80 లక్షల రూపాయలు మాత్రమేనని ప్రభుత్వ వాదనను శ్రీ సుందరయ్య సవాల్ చేశారు. ప్రజలను మభ్యపరచే దృష్టితో నిజమైన లెక్కలను కప్పిపుచ్చుతున్నారని ఆయన అన్నారు. ఈశుద్దుక్రింద పెట్టిన డిమాండు 24 కోట్ల రూపాయలు కాగా 1963-64 లో 17½ కోట్లు వసూలుచేశారని ఆయన అన్నారు

కేంద్రం తన ఎక్సైజు పన్నులను 700 లకాలం పెంచింది. ఈ భారమంతా మొత్తంగా రైతాంగంపైన పడేదేనని ఆయన అన్నారు

బంజర్ల పంపిణీ

తెలంగాణాలో పశుసంపద గొప్పగావున్న దృష్ట్యా వాటి మేతకోసం పాలకులాయకీ బన బంజర్లను ప్రభుత్వం కేటాయించాలంటున్నది తెలంగాణాప్రాంతంలోని పేదలకు భూపతి లేదు. వారు తిండికి కటకట పడుతుండగా పశుగ్రాసం విషయంలో ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ చూపడం విచిత్రంగా వుందని శ్రీ సుందరయ్య విమర్శించారు

జన్వాకోసం బంజర్లను కేటాయించుతున్నామనే వాదనగూడా బూటకమేనని ఆయన అన్నారు మనరాష్ట్రం మొత్తంపైన ఒక లక్షమంది పైన్యంలోచేరారనుకుంటే వారికోసం తలకొక 5 ఎకరాల బంజరును కేటాయించి మిగతా భూమిని భూపతిలేని విరుపేదలకు పంచవచ్చుగదా అని ఆయన ప్రశ్నించారు.

ధరల పెరుగుదల

జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి యేకోశానా వున్నట్లు కన్పించదనీ చౌకధాన్యం దుకాణాలూ ఏర్పాటుచేసే విధానం చూస్తుంటే ఈ విషయం స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు

అధిక ధరల అలవెన్సు పెంపుదల సమస్యను ప్రస్తావించి యీ విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతున్నదన్నారు వివిధ కార్పొరేషన్లు స్వయంపాలక సంస్థలనే పేరిట, యితర ఉద్యోగుల కిచ్చిన స్వల్ప అలవెన్సును పైతం వారికి నిరాకరించడం జరిగిందన్నారు. ఎలక్ట్రిసిటీబోర్డు క్రింద పనిచేసే ఉద్యోగులవిషయంలో యీవిధంగానేఅన్యాయం జరిగిందని ఆయన ఉదహరించారు

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రణాళిక విధానాలను విమర్శిస్తూ తత్ఫలితంగా ధనిక వర్గాలకు మాత్రమే ప్రయోజనాలు చేకూరుతున్నవనీ సాధారణ పేదప్రజలు పన్నుల భారంతో కృంగిపోతున్నారని ఆయన అన్నారు

శాసన సభలో తన సంఖ్యాబలంతో జనతాలోని శేషలం 5 శాతం ప్రజలకు మాత్రమే పొలాన్యాయం కల్పిస్తూ అత్యధిక సంఖ్యాలకుపై భారాలు మోపే ప్రభుత్వ విధానాలను ప్రజలు సహించే స్థితిలోలేరని ఆయన హెచ్చరించారు

రాష్ట్రంలో జరుగుతున్న సత్యాగ్రహోద్యమాన్ని ప్రస్తావించి అది గిరిజనమైన కొన్ని ప్రజావ్యతిరేక వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన మాత్రమేనని ఆయన వివరించారు

అవినీతి నిర్మూలనకు తగిన చర్యలు

పార్లమెంటరీ కమిటీ సమాలోచనలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

వివిధ స్థాయిల్లో అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వచర్యలతో పాటు అనధికార రీత్యా కూడా కృషి జరగాలన్న దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా సభకాన్ని మొత్తమీద పార్లమెంటులో కమ్యూనిస్టు ప్రతిపక్షాలకు జనసంఘం స్వతంత్ర పార్టీలు బలపరచాయి.

శ్రీ నందా ఏర్పాటుచేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అవినీతి నిర్మూలించే దుకు శ్రీ నందా యిటీవల ఏర్పాటుచేసిన సంయుక్త సభల సమితితో సహకరించడానికి అంగీకరించారు

ఆ సమావేశంలో శ్రీ నందా ప్రసంగిస్తూ కొదిమంది జరిపే అవినీతి చర్యలవలన హెచ్చుగా అవస్థలు పాల్పడుతున్నదినమాత్రమే నసీ అందువలన అవినీతి నిర్మూలనకు పోరాడవలసివుందన్నారు

లంచగొండితనానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించగలమనికూడా ఆయనన్నారు

శ్రీ హెచ్ వి కామత్ మాట్లాడుతూ మంత్రుల ఆస్తిపాస్తులను అప్పుడప్పుడు బయటపెట్టవలసి వుంటుందని సూచించారు

శ్రీ యస్ జి రంగా (స్వతంత్ర) మాట్లాడుతూ ఆశ్రిత పక్షపాతమే రాజకీయ అవినీతికి అసలు కారణమన్నారు. లంచగొండి తనాన్ని ఆశ్రిత పక్షపాతాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే అన్నిరాజకీయపార్టీల ప్రతినిధులు గలిగిన ఉన్నతాధికారంగల ఒక రాజకీయ సంస్థను ఏర్పాటు చేయడం అవసరమన్నారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్త శ్రీ హిరేన్ ముఖర్జీలు మాట్లాడుతూ సంయుక్త సదాచారసమితి బలమైనదిగా వున్నప్పుడే దానివలన ఏమైనా ఫలితం కలుగుతుందన్నారు

శ్రీ ప్రకాశవీరశాస్త్రి (ఇండి) అవినీతి నిర్మూలనకు శ్రీ నందా చేస్తున్న కృషిని అభినందించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

గైరాన్ భూములపై నిషేధంరద్దు

హైద్రాబాద్ ఫిబ్రవరి 7

తెలంగాణా ప్రాంతంలోవిస్తీర్ణగ్రామంలోను వ్యవసాయ యోగ్యమైన భూమిలో 10 శాతం పశువుల మేతకోసంచేసిన కేటాయింపును రద్దు చేసినందువల్ల ఇబ్బందేమీకలగలేదని రెవిన్యూ మంత్రి శ్రీ యస్ రాజమల్లారెడ్డి ఏర్పాటు ఆంధ్ర ప్రాంతంలో యీవిధమైన నిబ్బంధనను సడలించేప్రసక్తి లేదని తెలంగాణా ప్రాంతీయ సంఘ యీ కేటాయింపును 10 నుండి 5 శాతానికితగ్గించాలనినిపాదించేసందర్భంలోఅయినచెప్పారు

మనరాష్ట్రంలో 4000 ప్రయివేటు బియ్యం మిల్లులను సహకారరంగంలోకి కొనివచ్చే ప్రతిపాదన ఏదీలేదనీ కొత్తగా ఏర్పాటయ్యే వాటిని సహకారరంగంలో ప్రోత్సహించాలనే యోచనమాత్రం వుందనీ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నిన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిచ్చారు

శ్రీ పి రంగోపాల్‌నాయుడు అడిగిన మరో ప్రశ్నకు సహకారంగా యావద్భారత ప్రాతిపదికపై వ్యవసాయ సర్వేను ఏర్పాటు గురించి కేంద్రం చేసిన సూచనకు రాష్ట్రప్రభుత్వం సమ్మతించిందని మంత్రి చెప్పారు



కమ్యూనిస్టుల సత్యాగ్రహం బూటకమని ప్రదేశ్ పంచాయతీరాజ్ అధ్యక్షుడు జలగం వెంగళరావు ప్రకటించారు

నెహ్రూ అస్వస్థత అవకాశంగా విధానాల మార్పుకు వి. టి. కె. ప్రయత్నం

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త నిశిత విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

ప్రధానమంత్రి అస్వస్థత గావుండటాన్ని అవకాశంగా తీసుకొని ప్రభుత్వ ఆర్థిక విధానాలను శ్రీ టి టి కృష్ణమాచారి ఇష్టానుసారంగా మార్చివేయటానికి యత్నిస్తున్నారని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త విమర్శించారు

ప్రణాళిక పునః పరిశీలనపై నేడు రాజ్యసభలో చర్చ జరిగిన సందర్భంలో శ్రీ భూపేష్ గుప్త ప్రసంగిస్తూ ప్లానింగ్‌కమిషన్ కొత్తఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా తెచ్చిపెడుతున్న నూతన సిద్ధాంతాలు ప్రమాదకరమైనవనీ ప్రజాతంత్ర ప్లానింగ్ విధానానికి అవి ఆమోదయోగ్యం కావని చెప్పారు.

ఇందుకు విరుద్ధంగా శ్రీ అశోకమెహతా నిర్వహించుతున్న పాత్రను జనసంఘ నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ కాంగ్రెసు సభ్యులూ ప్రశంసించారు

వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు ప్లానింగ్ కమిషన్‌లో వుండటం వలన దానికి జాతీయ స్వభావం చేకూరుతుందని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

లాభదృష్టి విదేశ పెట్టుబడులు పన్నులు-వీటిపై శ్రీ అశోకమెహతా కలిగివున్న అభిప్రాయాలతో తాను ఏకీభవించజాలనని శ్రీ భూపేష్‌గుప్త స్పష్టంచేశారు.

ప్లానింగ్ కమిషన్ మందకొడిగా వ్యవహరించుతున్నదని ఆయన విమర్శించారు.

ప్రతిపక్ష నాయకులలో ఒకరైన శ్రీ అశోక మెహతాను ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుగా నియమించడంవల్ల శ్రీ భూపేష్‌గుప్త సంతృప్తిని వెల్లడించారు అయితే శ్రీ అశోక మెహతా పాతబాటనే నడుస్తున్నారని విచారం వెలిబుచ్చారు పెట్టుబడిదారులు విపరీతంగా లాభాలను దోచుకుంటున్నారనీ కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నారనిచెప్పడానికి శ్రీగుప్త పత్రికల్లో ప్రకటించిబడిన కొన్ని వార్తలనే చదివి వినిపించారు

ప్రధాన మంత్రి అస్వస్థతగా ఉండటాన్ని అవకాశంగా తీసుకొని ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రభుత్వ ఆర్థిక విధానాలను మార్చివేస్తున్నారని శ్రీ భూపేష్ విమర్శించారు స్వదేశ విదేశీ గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభించుతున్నదనికూడా ఆయనన్నారు

నేటి చర్చలో శ్రీ సి డి పాండే శ్రీ సురేష్ దేశాయి (కాంగ్రెస్) శ్రీ కుందా శేఖర్ (పి యస్ పి) గార్లు కూడా పాల్గొన్నారు ఎదేశ పెట్టుబడులు లేకుండా మనం ముందుకు పోగలమనే శ్రీ భూపేష్‌గుప్త అభిప్రాయంతో వారు తమ విభేదాన్ని వెల్లడించారు

శ్రీ బి యమ్ భార్గవా (కాంగ్రెస్) మాట్లాడుతూ ప్రణాళికలోని వివిధపథకాలను అమలు జరిపే సందర్భంలో ప్రజల సహకారం తీసుకోవడంలేదని విమర్శించారు

శ్రీ లోకనాథ్‌మిశ్రా (స్వతంత్ర) గ్రామాల్లో యాజమాన్యం కేంద్రీకరణ హెచ్చుగా జరుగుతున్నదన్న వాదనను నిరాకరించారు

శ్రీ మోహన్‌లాల్ సక్సేనా (కాంగ్రెసు) మంత్రులు తమకా అప్పులను విమర్శించారు

ప్లానింగ్ కమిషన్‌ను శుద్ధి చేయవలసిన అవసరంగాఅదన్నారు

శ్రీ కె అర్జున అరోరా (కాంగ్రెసు) ప్రావిడెంటుఫండు రేటు 8 శాతంనకు పెంచాలని సూచించారు

శ్రీ దండ్రశేఖర్ (పి యస్ పి) అశోక మెహతా విదేశాంగ విధానాలను బలపరచారు

సైప్రస్ కల్లోలాలలో 800 మంది టర్కీ జాతీయుల మృతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

ఈ మధ్య సైప్రస్‌లో జరిగిన కల్లోలాలలో 800 మంది టర్కీ జాతీయులు చంపబడ్డారని సైప్రస్‌లోని టర్కీ జాతీయ కౌన్సిల్ అధ్యక్షులు బిరాస భద్రతా సమితి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

సింహళ-చైనా ప్రధానుల సంప్రతింపులు ప్రారంభం

భారత - చైనా సరిహద్దు వివాదం చర్చకు వచ్చే సూచన

కొలంబో ఫిబ్రవరి 27

చైనా సింహళ ప్రధానులమధ్య నేడు ఉదయం 11 గంటలనుండి సంప్రతింపులు ప్రారంభమైనాయి

ఈసంప్రతింపుల పలితంగా తమ సరిహద్దు సమస్య పరిష్కారం కోసం చైనా భారత ప్రధానుల సమావేశానికి ప్రాతిపదిక యేర్పడగలదని యిక్కడి రాజకీయ పరిశీలకులు ఊహాగానాలు చేస్తున్నారు

ఈ వివాదాన్ని పరిష్కరించుకునేటందుకు తాను చైనా ప్రధానిని ఒప్పించగలననే ఆశాభావాన్ని శ్రీమతి బండారునాయకే మొన్నఇక్కడ చేసిన ఒక ప్రసంగంపై ఆధారపడి వారీవిధంగా ఊహిస్తున్నారు

సింహళ ప్రభుత్వం తరపున శ్రీమతి బండారునాయకే తోబాటు రక్షణ విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి పెలిక్స్ డియాస్ బండార్ నాయకే మరికొందరు మంత్రులు పాల్గొంటున్నారు

చైనా ప్రధాని చెంట విదేశాంగశాఖ మంత్రి చెన్-యీ సింహళంలోని చైనా రాయబారి మరో 12 మంది అధికారులు వున్నారు

సింహళ సందర్శనానంతరం చైనాప్రధాని మరో ఆసియాదేశానికికూడా వెళ్తారని గరవారం ఇక్కడ వార్తలు వెలువడ్డాయి

ఆ దేశ యేదైనదీ యింతవరకు ధృవపడలేదు

ప్రస్తుత సమావేశంలో ఉభయ దేశాల మధ్య ఆర్థిక - సాంస్కృతిక సంబంధాల విషయాలనైనే గాక తొలి బాండుంగ్ సభ పరిశీలో ఆసియా - ఆఫ్రికా రాజ్యాల సభను ఏర్పాటు చేసే విషయం కూడా చర్చకు రావచ్చని భావిస్తున్నారు

ప్రస్తుతం అమల్లో వున్న చైనా - సింహళ వర్తక ఒప్పందాన్ని విస్తృత పరిచే ప్రతిపాదనలు గూడా యీ సమావేశంలో చర్చకు రానున్నవి

ఈ సమావేశం ప్రారంభమయ్యే ముందు చైనా ప్రధానీ ఆయన బృందం వారు హరగోలా అనేహోటికివెళ్ళి స్వర్గీయ బండార్ నాయకే సమాధిపద్ద శ్రద్ధాంజలి ఎమర్పించి వచ్చారు

నిర్బంధ సైనిక సమీకరణకు మలేషియా యోచన

కౌలాలంపూర్ ఫిబ్రవరి 28

బోర్నియోలో ఎర్పాటులు విషమిస్తే 21 29 ఏండ్ల వయస్సుగల యువకులను నిర్బంధంగా సైన్యంలో చేర్చుకునే పథకాన్ని చేపడుతుందని మలేషియా దేశీయ వ్యవహారాలమంత్రి డాక్టర్ ఇస్మాయేల్ బిన్ డాక్టర్ అబ్దుల్ రహమాన్ నేడొక రేడియో ప్రసంగంలో అన్నారు

బోర్నియో సారవాక్ దీవులలో ఇండోనీషియా అనుకూల గెరిల్లాదళాలతో మలేషియా ప్రభుత్వ సైన్యాలు ప్రస్తుతం పోరాడుతున్నాయి

21-29 ఏండ్లమధ్య వయస్సుగల యువకుల పేర్లను ప్రభుత్వం అప్పుడే సేకరించటం కూడా ప్రారంభం అయింది

పంజాబురాష్ట్ర శాసనసభలో రు 24 లక్షల లోటు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

మల్నాడ్ కర్షకసంఘ ప్రదర్శకులపై లాఠీ ఛార్జి, బాష్పవాయువు

ఎర్నాకుళం ఫిబ్రవరి 27

చురులి-కిరితోడ్ ప్రభుత్వ రిజర్వుఫారెస్టులలో యిళ్లుపేసుకొని నివసించుతున్నవారిని వారి నివాసాలనుండి వెళ్ళగొట్టినందుకునిరసనగా 300 మంది మలనాడ్ కర్షకసంఘ సభ్యులు నేడిక్కడ జరిపిన ప్రదర్శనలపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు లాఠీఛార్జి చేశారు

ప్రభుత్వ పారెస్టులనుండి తొలగించినవారి నిమిత్తం పోలీసులు తాత్కాలిక నివాసాలు నిర్మించుతున్నచోట ఈ ప్రదర్శనలుజరిగాయి ఎర్నాకుళంజిల్లా తోడుపూజ తాలూకాలో ఈ తాత్కాలిక నివాస ప్రాంతాలను నిర్మిస్తున్నారు లాఠీఛార్జీ చేసిన తరువాతకూడా ప్రదర్శకులు చెదిరిపోనందున బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చిందని పోలీసులు అంటున్నారు

పోలీసు లాఠీఛార్జి వలన ఇద్దరు మలనాడ్ కర్షక సంఘ కార్యకర్తలతో సహా పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తుంది

ప్రదర్శకులకు నాయకత్వం వహించిన మలనాడ్ కర్షక సంఘ అధ్యక్షులు శ్రీ జాన్ మంజూరన్ మరో 10 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు

తోడుపూజ తాలూకాలో ప్రభుత్వ పారెస్టులను 1960 తరువాత ఆక్రమించుకున్న వారి నందరినీ ప్రభుత్వం తొలగించడానికి నిర్ణయించుకుంది ఈ పారెస్టులు ఇడికి జల విద్యుత్ ప్రాజెక్టుకోసం లేదా పారెస్టుల రక్షణకు అవసరమని చెప్పి ప్రభుత్వం ఈవిధంగా తొలగించడం ప్రారంభించి ఇందుకు నిరసనగా మలనాడ్ కర్షకసంఘం ఈ ఆందోళనోద్యమాన్ని ప్రారంభించింది.

భీమవరంలో 154 మందిచే సత్యాగ్రహం

రాజీనామాచేసిన గ్రామమున్సిఫ్ నాయకత్వాన

భీమవరం ఫిబ్రవరి 27

అదనపు భూమిశిస్తురద్దు బంజర్ల సత్వర పంపకం సమస్యలపై ప్రభుత్వం అవలంబించుతున్న వైఖరికి నిరసనగా తమ పదవికి రాజీనామా యిచ్చిన పెదఆమిరం గ్రామమున్సబు తాలూకా గ్రామోద్యోగ సంఘ ప్రముఖులు కాంగ్రెస్ అభిమానులుఅయిన శ్రీ ముదుండి సత్యనారాయణరాజుగారు నేడు భీమవరం రెవెన్యూ తాల్యాలయంవద్ద 154 మందికి నాయకత్వం వహించి సత్యాగ్రహం చేశారు

పెదఆమిరం కోపల్లె వాండ్రం గ్రామాలకు చెందిన రైతాంగం 25 రెండెండ్ల బండ్లపై రెండు ట్రాక్టర్లపై కాంగ్రెస్ జండాలు కట్టుకొని భీమవరం పట్టణంలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు అధిక శిస్తును రద్దు చేయాలి బంజర్లను ఎంచాలి అని నినాదాలు హోరెత్తగా యి ఈవేళ జరిగిన సత్యాగ్రహంలో బంజరు పాగుదార్లు అనేకమంది ఉన్నారు వీరందరూ తోకతిప్ప గ్రామస్థులు శ్రీ మైల నాగయ్యవర్మ నాయకత్వాన సత్యాగ్రహంలో పాల్గొన్నారు

ఇది రైతు వ్యవసాయ కార్మికుల సత్యాగ్రహంకాదనీ కమ్యూనిస్టుల ప్రదర్శనం మాత్రమేనని ప్రభుత్వం కొన్ని పత్రికలు చేస్తున్న ప్రచారాన్నిఖండించుతూ శ్రీ ముదుండి సత్యనారాయణరాజుగారు ఇటీవల తాడేపల్లిగూడెంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే ఒక ప్రభుత్వోద్యోగి ప్రభుత్వ విధానానికి నిరసనగా రాజీనామా యివ్వడం రాష్ట్రంలో ఇదే ప్రథమం.

25 వ తేదీన

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ వేంద్ర భద్రయ్య నాయకత్వాన 25 వతేదీన 57 మందిభీమవరంలో సత్యాగ్రహం చేశారు పాగిడిపాలెంలో బంజరు పాగుదార్లుకూడా పాల్గొన్నారు ఈపాగుదార్లకు శ్రీ నాగిడి పాండురంగారావు నాయకత్వం వహించారు ఇందులో అయిదుగురు స్త్రీలుకూడా పాల్గొన్నారు. స్త్రీ సత్యాగ్రహులకు శ్రీమతి నాగిడి చంద్రావతి నాయకత్వం వహించారు.

భీమవరంలో స్త్రీలు సత్యాగ్రహంలో పాల్గొనడం ఇదే ప్రథమం పీరందరూ వట్టణ పీదులలో ఉద్రేగింపు జరిపిన తరువాత సత్యాగ్రహం జరిపారు నాగిడిపాలెం దెయ్యాలతిప్ప గొల్లవానితిప్ప పూసలమర్రు తోకతిప్ప మొదలయిన గ్రామాలలో పూరేగింపులు జరుపుకుంటూ వచ్చారు

సూర్యాపేట

సూర్యాపేటలో ఫిబ్రవరి 27వ తేదీన జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ దేవులపల్లి రామచంద్రరావు దూపాడు గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసయ్యగార్ల నాయకత్వాన నేడు 172మంది కాసరబాద్ దూపాడు మల్కాపురం గ్రామాలనుండి వచ్చినవారు నేడు సత్యాగ్రహం చేశారు పికెటింగు శాంతియుతగా సాగింది సత్యాగ్రహంలో 8 మంది స్త్రీలుకూడా ఉన్నారు

విజయవాడలో 150 మంది అరెస్టు

విజయవాడలో తాలూకా కార్యాలయం ముందు నేడు 150 మంది శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు. వీరందరినీ పోలీసులు అరెస్టు చేశారు.

వీరిలో కృష్ణలంక నుండి 65 మంది 65 మంది కర్రెలు కొట్టేకార్మికులు 20 మంది హోటల్ కార్మికులు ఉన్నారు నెల్లూరు జిల్లాకు చెందిన 40 మంది రైతులు కూడా ఈరోజు సత్యాగ్రహంలో పాల్గొన్నారు వీరు అక్కడ పొలంలని చేనప్పుడు ఇక్కడకువచ్చి పట్టణంలో పనిచేసుకుంటూ ఉంటారు

ఈరోజు సత్యాగ్రహం జరిపిన దళాలకు ఈ క్రిందివారు నాయకత్వం వహించారు

శ్రీయుతులు వి నాగేశ్వరరావు ఎం ఆర్ వి రమణ షేక్ మస్తాన్ ఎం హనుమారెడ్డి కె నాగిరెడ్డి ఆర్ ఎల్లమంద పి శ్రీ

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర

పాకిస్తాన్ దురంతాలు

భారత సరిహద్దులపై పాకిస్తాన్ సాయుధ దళాల దాడులు, రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయి.

ఫిబ్రవరి 21న కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ శ్రేణిని దాటి పాకిస్తాన్ సాయుధ దళాలు, భారత పోలీసు బలగానికి చెందిన ఒకదళాన్ని అపహరించాయి. ఈ దళంలోని 23గురు పశ్చుల జాడ ఇప్పటికి తెలియదు. వీరిలో చాలామంది మరణించి ఉండవచ్చునని ఊహ.

తూర్పు సరిహద్దులో అస్సాం, త్రిపుర రాష్ట్రాలలోకి జొరబడి, పశువులను, పంటలను అపహరించటం పాకిస్తాన్ దుండగులకు సర్వ సాధారణమైంది.

అంతేకాదు. పాక్ ప్రభుత్వం అనుసరిస్తున్న మతద్వేష విధానాల ఫలితంగా వేల సంఖ్యలో హిందువులు, క్రైస్తవులు పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వస్తున్నారు. ఇలా వలస వచ్చేవారిపై కొన్ని సందర్భాలలో పాకిస్తాన్ పోలీసులు కాల్పులు కాల్చిన దురంతాలుకూడా వెల్లడవుతున్నాయి.

ఇట్టి కాల్పులఫలితంగా కొందరు బాలురు సైతం మరణించినట్లు, వారి శవాలను పాకిస్తాన్ అధికారులు నదులలో పారవేసి ఆచూకీ దొరకటంకూడా అసాధ్యం చేస్తున్నారని తెలుస్తున్నది.

కనీసమానవతా సూత్రాలకే కళంకం కలిగించే ఇట్టి ఘాతుక చర్యను హృదయమున్నవారందరూ గర్హించితీరుతారు.

భద్రతాసమితిలో కాశ్మీర్‌పై తమ కనుకూలమైన తీర్మానాన్ని చేయించుకోవటంలో పాకిస్తాన్ విఫలంకావటంతో, భారత సరిహద్దులపై ఈ దాడులు తీవ్రమైనాయి. భారత దేశాన్ని ఇరుకున పెట్టటానికి సరికొత్తచర్య లేవో తీసుకోనున్నట్లు ఆనాడే పాక్ విదేశాంగమంత్రి భుట్టో తెలిపారు.

బహుశా సరిహద్దులపై దాడులు, కాందిశీకులపై కాల్పులు, వంతుల అపహరణ-ఇవే భుట్టో మనస్సులో ఉండి ఉండవచ్చు.

పాకిస్తాన్ నుండి పదివేలమంది వరకూ క్రైస్తవులు వలసపోయారని భుట్టో సైతం అంగీకరిస్తున్నాడు. ఈ సంఖ్య పదివేలు కాదని 50 వేలవరకు ఉన్నదని భారత ప్రభుత్వ వర్గాలద్వారానూ, అంతర్జాతీయ క్రైస్తవ సంస్థ వెల్లడి చేసిన సమాచారం ద్వారాను తెలుస్తున్నది.

మైనారిటీలకు ఎట్టి రక్షణ లేని స్థితిని పాకిస్తాన్ ప్రభుత్వం కలిగిస్తున్నది. కాగా పాకిస్తాన్‌లోని వెక్కుమంది పత్రికా సంపాదకులు తదితరులు, ఇటీవల ఒక ప్రకటనలో మైనారిటీలపట్ల సుహృద్భావం ప్రదర్శించాలని చేసినవిజ్ఞప్తి గమనార్హం. మత సామరస్యంకొరకు కృషి చేసే ఇట్టి శక్తులు పాకిస్తాన్‌లో మరింతగా బలబడినపుడే పాకిస్తాన్‌లోని మైనారిటీలకు రక్షణ ఏర్పడగలదు.

సరిహద్దు దాడులు, మైనారిటీల తరిమివేత, కాందిశీకులపై కాల్పులు మొదలైన అకృత్యాలద్వారా, భారత ప్రభుత్వాన్ని బెదిరించి, కాశ్మీర్‌పై తమ కనుకూలమైన పరిష్కారం పొందాలని పాకిస్తాన్ ఆశిస్తున్నట్లున్నది.

ఇది కేవలం అడియాసమాత్రమే.

భారత దేశంలో కాశ్మీర్ విలీనీకరణను తిరగదోడడంఎప్పటికీ జరగదు. అన్నిముఖ్యాంశాలలోనూ కాశ్మీర్ ఇతరరాష్ట్రాల వలెనే భారత దేశంలో ఇప్పటికే అంతర్భాగమైంది. మిగిలిపోయిన మిన హాయింపులను కూడా క్రమక్రమంగా తొలగించేందుకుప్రయత్నాలుజరుగుతున్నాయి.

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగాలని ఈ నాటికీ పాకిస్తాన్ పాత పాట పాడుతున్నది. కాగా కాశ్మీర్ నుండి తమ సేనలను ఖాళీ చేయవలసిందిగా భద్రతా సమితి లోగడ చేసిన తీర్మానాలను మాత్రం పాకిస్తాన్ ఖాతరు చేయడంలేదు.

హజరత్‌బాల్ మసీదు నుండి ప్రవక్త శిరోజ అపహరణ ఉదంతం కాశ్మీర్‌లో ఎట్టి మత కలహాలను కలిగించకపోయినా, తూర్పుపాకిస్తాన్‌లో తీవ్ర మత కలహాలకు కారణమైంది. కాశ్మీర్‌లో జరిగే ప్రతిఘటనను పాకిస్తాన్ ప్రభుత్వం ఎలా దుర్వినియోగ పరచుకుంటుందో ఈ ఉదంతం తెలియజేస్తున్నది.

ప్రవక్త శిరోజం అపహరణ ఉదంతమే. తూర్పుపాకిస్తాన్‌లో ఇంతటి తీవ్ర దుష్ప్రచారాలకు తోవ తీయగా, ఇక జనవాక్యసేకరణ ఎంతటి దుర్ఘటనలకుత్రోవతీస్తుందో ఊహించవచ్చునని భారతవిద్యాసంస్థ శ్రీ చాగ్లా ఇటీవలచేసిన ప్రకటన గమనార్హం. జనవాక్య సేకరణ సమస్య ఇక భూస్థాపితమైనట్లేననికూడా శ్రీ చాగ్లా ప్రకటించారు.

కాగా, కాశ్మీర్‌లో ప్రజల అసంతృప్తిరూపంలో వ్యక్తమైనా,దానిని పాడుగునేఉన్న పాకిస్తాన్ ప్రభుత్వం దుర్వినియోగ పరచుకోవడం జరిగితీరుతున్నది. ఇటీవల కాశ్మీర్‌లో జరిగినఘటనలన్నీ, ప్రస్తుతమంత్రివర్గం పట్ల,ముఖ్యంగా బక్షీగులాం మహ్మద్ అనుచరులపట్ల ప్రజలకు గల అసంతృప్తికి చిహ్నాలు మాత్రమే. కనుక ప్రజల విశ్వాసం చూరగొన్న మంత్రి వర్గాన్ని కాశ్మీర్‌లో ఏర్పరచటం; నేటి ముఖ్య సమస్యగా ఉంది.

కాశ్మీర్ జాతీయ మహాసభశాసనసభ పార్టీ కొత్తనాయకుని ఎన్నికకై నేడే సమావేశం కానున్నది. ప్రజా విశ్వాసం చూరగొన గలిగిన వ్యక్తిని శాసనసభ పార్టీ నాయకుడుగా ఎన్నుకోవటం అవసరం.

అలా జరిగిననాడు, అటు బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు, ఇటు చైనా, కాశ్మీర్‌పై పాకిస్తాన్ ఆశ్యాశలకు ఇస్తున్న పత్తాసువలన ఎట్టి దుష్పరిణామాలు రాకుండా జాగ్రత పడగలుగుతాము.

క్యూబా చక్కెర-మాస్కో ఒప్పందం

పైథెల్ కాస్ట్రో యీ మధ్య మాస్కోకు పోయి, రష్యా క్యూబా దేశాల దీర్ఘకాలిక వ్యాపార ఒప్పందంమీద సంతకం చేసినారు. ఇది భవిష్యత్తులో క్యూబా ఆర్థిక అభివృద్ధి దృష్ట్యానే గాకుండా ఆ రెండు దేశాల మైత్రీ సంబంధాల దృఢీకరణ దృష్ట్యా కూడా ఒక ముఖ్య ఘటన.

ఈ ఒప్పందం ద్వారా, 1965-70 సంవత్సరాలలో, పౌను 6 సెంట్ల వంతున, అనగా మెట్రిక్ టన్ను 132 డాలర్ల 26 సెంట్ల వంతున, 241 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను అమ్ముకునే హామీ క్యూబాకు లభించింది.

క్యూబా ఆర్థిక వ్యవస్థకు యిది 300 కోట్ల డాలర్ల రాబడి అన్నమాట. అనేక జాతీయ అభివృద్ధి ప్రణాళికల సంపూర్తికి ఈ రాబడి దృఢమైన పునాదిగా ఉండగలదు.

కొన్ని పాశ్చాత్య పత్రికలు యీ ఒప్పందాన్ని విమర్శించి, యిది అమలు జరుగుతుందా అని సందేహాలు వెలిబుచ్చినాయి. రష్యా క్యూబాలు 1960-64 వ్యాపార ఒడంబడికను చేసుకున్నప్పుడు కూడా యిట్లే జరిగింది.

ఈ ఒప్పందం ప్రకారం క్యూబాకు లభించే చక్కెర ధర ప్రపంచ మార్కెట్ ధర కంటే తక్కువగా పుండదని ఈ పత్రికలూ, కొందరు పాశ్చాత్య రాజకీయ వ్యక్తులూ వాదిస్తున్నారు. కాని, యిది వాస్తవాలను వికృతపరచడమే. కొత్త ఒప్పందంలో ఐదు సంవత్సరాల కాలానికి నిర్ణయమైన ధర పౌనుకు 6 సెంట్లు. ఒప్పందం అమలులోకి వచ్చేనాటికి (1965 కు) ఏ ధర వుంటుందో నికరంగా తెలుసుకోలేము.

ఈనాడు చక్కెర ధర 8 సెంట్లు వుంది. దీన్నిబట్టి, రష్యాచేత క్యూబా "మోసగింపబడిం"దనీ, "రాజకీయ కాలజాల మూలంగా" తక్కువ ధరకు క్యూబా ఒప్పుకోవలసి వచ్చిందనీ, ఒప్పందపు శత్రువులు అంటున్నారు. వాళ్ళ ఊహాగానంలో వున్న ధర ప్రపంచ మార్కెట్‌లో వచ్చే హెచ్చు తగ్గులను బట్టి మారుతూ వుంటుంది. ప్రపంచ మార్కెట్ యీనాడు పెరుగుతూ వుంది.

ఒక విషయంమాత్రం వారు ప్రస్తావించరు. చక్కెర ప్రపంచ మార్కెట్ ధర, గతంలో దాదాపు సర్వదా, ఈ నాటిధరకంటే తక్కువగా వుండిడమేగాదు, కొత్త ఒప్పందంలోని ధరకంటే కూడా తక్కువగా వుండేది.

మరొక విషయంకూడా వారు ప్రస్తావించరు. ముందుగా నిర్ణయింపబడిన ధరతోక్యూబా చక్కెరవిక్రయానికియింత దీర్ఘ కాలికఒప్పందం జరగడం యిది మొట్టమొదటిసారి. క్యూబా ఆర్థికవ్యవస్థను ప్రపంచమార్కెట్ ఆటుపోటులనుండిరక్షించడానికి. క్యూబానువెలివేసే విధానాన్ని అనుసరిస్తున్న అమెరికా ప్రభుత్వం భవిష్యత్తులో యే దర్యలైనా తీసుకోగల అవకాశం వుంది గనుక ఆ దర్యలనుండి రక్షించడానికి, ఈ ఒప్పందం ఉపకరిస్తున్నది.

కాస్ట్రో ప్రకటన

యీ మాస్కో ఒప్పందం "అంతర్జాతీయ నవీన విభజన విధానమూ, భిన్నదేశాల మధ్య స్వేచ్ఛావ్యాపారమూ, మానవజాతికి యివ్వగల భవితవ్యానికి మంచి ఉదాహరణ "అని హవానాలో పెలివిజన్‌లో మాట్లాడుతూ కాస్ట్రో వివరించినాడు.

చక్కెరధరల హామీ క్యూబాచెరుకు ఉత్పత్తికి ఎంత ముఖ్యమైందీ కాస్ట్రో నొక్కిచెప్పినాడు. గతంలో ప్రపంచ మార్కెట్‌ధరల ఆటుపోట్లను బట్టి చెరుకుఉత్పత్తిఉండేది చెరకు ఉత్పత్తి తగ్గించవలసినప్పుడు దేశంలో నిరుద్యోగం పెద్ద ఎత్తున ఏర్పడేది.

పైథెల్ కాస్ట్రో యీవిధంగా అన్నాడు: చక్కెరను మనం పెట్టుబడిదార్లకంటె చౌకగా ఉత్పత్తి చేయగలం. చక్కెర ఉత్పత్తికి మనకున్న ప్రత్యక్షసిద్ధమైన పరిస్థితులు ప్రపంచంలో ఏదేశానికీలేవు. చక్కెర ఉత్పత్తిని తగ్గించే విధానానికిగానీ, మార్కెట్ల పంపిణీవిధానానికి గానీ మనం ఎన్నడూ తిరిగిపోము. ఉత్పత్తిని తగ్గించే ఒప్పందాలను క్యూబా చేసుకోదు."

రష్యాతో చేసుకున్న కొత్త ఒప్పందం వలన ఆర్థిక అభివృద్ధికి యేర్పడిన అవకాశాల ద్వారా, క్యూబా ఎగుమతులు 1970 నాటికి 150 కోట్ల డాలర్లకు చేరగలవు." అని కాస్ట్రో అన్నాడు.

క్యూబాను "అంటిలీస్ దీవులలో రత్నం వంటిది" అంటాడు, కరిబియన్ సముద్రంలోని "చక్కెర ముద్ద" అనికూడా క్యూబాను అంటాడు. క్యూబా చరిత్ర అంతా, దాని స్వాతంత్ర్య పోరాటమూ, 20 వ శతాబ్దంలో తూమికొరకు పొరాగ్యాం కొరకూ, స్వాతంత్ర్య సంరక్షణ కొరకూ ఆ ప్రజల పోరాటమూ, అన్నీ చెక్కెరతో ముడిపడి వున్నాయి. క్యూబా ప్రజల సమస్త జీవితమూ చక్కెర అనే యిరుసుచుట్టూ తిరుగుతూ వుంది.

"క్యూబాలో ప్రతిదాన్నీ, ఉద్యోగ విస్తృతినీ, ఎంతకాలం కార్మికులకు పని వుంటుందనే విషయాన్నీ, దైర్యరవాణా పరిమాణాన్నీ, రేవులోవుండే పనినీ, అంగళ్ళలో వ్యాపారాన్నీ, తుదకు సినిమాలు చూసే జనసంఖ్యను కూడా చక్కెర పరిమాణమూ,చక్కెర ధర నిర్ణయిస్తాయి," అని 'హూరల్ క్యూబా' అనే గ్రంథంలో లారీనెల్సన్ అన్నాడు.

చక్కెర ప్రవేశం

పూర్వం హైత్రీనుండి యూరప్‌కు చక్కెర సరఫరా అయ్యేది. అప్పుడు క్యూబాలో కాఫీ, పొగాకు, మాంసం, ఉత్పత్తి బాగావుండేవి. 1789 లో హైత్రీలో బానిసల విప్లవం జరిగి ఫ్రెంచి పరిపాలన అంతం కావడంతో, క్యూబాలో చక్కెర రాజ్యం ఆరంభమైంది.

1850 లో, క్యూబాలో, 5 లక్షల టన్నుల చక్కెర మాత్రమే ఉత్పత్తి అయింది. ఇది క్రమక్రమంగా పెరిగి 1900 నాటికి 15 లక్షల టన్నులు అయింది. అప్పటికి క్యూబా భూమిలో నూటికి 60 వంతులు స్పానిష్ భూస్వాముల చేతిలో వుండేది.

స్పెయిన్‌కూ అమెరికాకూ జరిగిన యుద్ధం ముగిసినప్పుడు, అమెరికాకు వలస దేశమైంది క్యూబా. అమెరికా పెట్టుబడులు క్యూబామీద దండయాత్ర ప్రారంభించినాయి. స్పానిష్ భూస్వాములు పారిపోగా, తమ చెరకు తోటలనూ, కాఫీ తోటలనూ, కారు చౌకగా అమ్మివేసినారు. అమెరికన్ ఛేజ్‌బ్యాంకు కాక 15 లక్షల ఎకరాలను 6 లక్షల డాలర్లకు కొనివేసింది. యునైటెడ్‌ఫ్రూట్ కంపెనీ 2 లక్షల ఎకరాలను 82 వేల డాలర్లకు కొనుక్కున్నది.

1925 వ నాటికి క్యూబా ఆర్థిక వ్యవస్థ అంతా అమెరికా పెట్టుబడిదార్ల హస్తగతం అయింది. 1904 లోనే క్యూబాకు స్వాతంత్ర్యం యివ్వబడిందిగానీ, వాస్తవంగా అది అమెరికాకు వలసదేశంగానే ఉండిపోయింది.

చక్కెర, కాఫీ, పొగాకు, వీటిని ఉత్పత్తి చేసే అత్యుత్తమ భూముల్లో సూటికి 65 వంతులూ, పశుక్షేత్రాలలో 10 వంతులూ, అమెరికా చక్కెర దళవర్తుల స్వాధీనంలో వుండినాయి.

1957లో క్యూబా ప్రజలలో 2 లక్షల మందికి నెలట భూమికూడా లేకపోగా, యునైటెడ్ ఫ్రూట్ కంపెనీకి 3 లక్షల 70 వేల యెకరాల శ్రేష్ఠమైనచెరుకుతోటలు వుండినాయి.

1952 లో, అమెరికాకు 78 పెద్ద చక్కెరమిల్లులుక్యూబాలో వుండేవి. క్యూబా చక్కెరలో 80 శాతం వీటిలో ఉత్పత్తి అయ్యేది. చెరుకు తోటలనూ చక్కెర మిల్లులనూ, రేవుపట్టణాలనూ కలిపే రైల్వేలలో ముప్పాతిక భాగం అమెరికా కంపెనీల ఆస్తి.

అందువల్లనే, సుప్రసిద్ధ అమెరికన్ ఆర్థిక చరిత్రకారుడు విలియం రిట్ యీ విధంగా ఆనవలసివచ్చింది:

"అమెరికాపెట్టుబడులు చొచ్చుకుపోవడంతో క్యూబా, చెరకు తోటల, పొగాకు తోటల, దేశం అయింది. ఈ తోటలన్నీ విదేశస్తులవి. వాటిలో పనిచేసే వారు అస్తిలేని కార్మికులు. వాళ్ళ దారిద్ర్యం అగాధమైనది. వాళ్ళ జీవితం అమెరికా మార్కెట్ మీద ఆధారపడి వుంది.

కానీ చక్కెర పరిశ్రమ ఒక రుతువులో మాత్రమే వుంటుంది. ఆ రుతువు ఏడాదికి నాలుగు నెలలు మాత్రమే వుంటుంది. చెరుకు కోతలు జరిగే నాలుగు నెలలు గడచిన తర్వాత "మృతరుతువు" వస్తుంది. తక్కిన 8 నెలలూ వారికి నిరుద్యోగమే. ఆ 8 నెలలూ యజమాని వద్దనో, గ్రామదుకాణా దారుని వద్దనో అప్పులు చేసి బతికేవారు. ఆ 8నెలలతర్వాత పనిదొరికితే, ఆ అప్పులకుగానూ యీ జీతం రాకట్టులో వుండేది.

జానపద గేయం

క్యూబాలో ఒక పాత జానపదగేయంవుంది. స్వతంత్రపౌరుడా, క్యూబాదేశపు స్వతంత్ర పౌరుడా ఏమిటి నీ బాధ? నీకు స్వేచ్ఛ లేదా? లేదు-నాకు స్వేచ్ఛ లేదు, మా దేశపు చక్కెరకు స్వేచ్ఛ లేనంత కాలం నాకూ స్వేచ్ఛలేదు. అని ఆగేయ తాత్పర్యం. ఈ విధంగా క్యూబా ప్రజల మనసుల్లో చక్కెర స్వేచ్ఛకు చిహ్నంగా రూపు దాల్చింది. క్యూబా ఆర్థిక వ్యవస్థ అంతా ఏక వస్తూత్పాదకమే. చక్కెర మాత్రమే ఉత్పత్తి అయ్యేది. తక్కిన వస్తువులన్నీ, ఆదేశాళ్ళ తల పిన్నులు మొదలుకొని ట్రాక్టర్లవరకు, ప్రింటింగు ప్రెస్సులవరకు, దాదాపు అన్నీ దిగుమతి అయ్యేవి, సూటికి 70 వంతులు ఆహారపదార్థాలు టొమాటోలు, కోడిగుడ్లూ కూడా, దిగుమతి అయ్యేవి.

1934 వరకు అమెరికా కంపెనీలు, ఇతర దేశాల కంపెనీలు చెల్లించే ధరలే క్యూబా చక్కెరకు చెల్లించేవి, ఆ ఏడు అమెరికా ప్రభుత్వం కోటా పద్ధతి యేర్పాటు చేసింది. అమెరికాలో ఉత్పత్తి అయ్యే బీటు చక్కెరను రక్షణ కల్పించడానికే యీ కోటా పద్ధతి ఉద్దేశింపబడింది.

మామూలుగాక్యూబానుండి అమెరికాకు ఎగుమతి అయ్యే చక్కెరకంటె తక్కువ కోటా క్యూబాకు యివ్వబడింది. కోటా తక్కువ బట్టా, ఎక్కువ ధర వస్తున్నదని క్యూబా ప్రజలు సంతోషించినారు. కొన్నాళ్ళ తర్వాత ధరకూడా తగ్గింపబడింది. రెండవ ప్రపంచ యుద్ధంలోనూ కొరియా యుద్ధకాలంలోనూ, సూయజ్ సంక్షోభకాలంలోనూ ప్రపంచ మార్కెట్ ధరకంటె తక్కువ ధర చెల్లింపబడింది.

అమెరికాకూ క్యూబాకూజరిగే వాణిజ్యంలో క్యూబాపై యెప్పుడూ అమెరికాకు రుణపడి వుండేది. చక్కెరకు మంచిధర వచ్చినప్పుడు కూడా సుంకాల రూపంలో అలాభమంతా అమెరికావాడు తిరిగి దోచుకునేవాడు.

ఎగుమతి దిగుమతి సుంకాలతో క్యూబాకు జరిగిన అన్యాయం వలన, 1949 - 57 మధ్య సంవత్సరాలలో క్యూబాకు 100 కోట్ల డాలర్ల నష్టం సంభవించింది.

రష్యా, క్యూబాల దీర్ఘకాలిక ఒప్పందం పరస్పర మైత్రిమీద ఆధారపడింది. క్యూబా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోడానికి ఆ ప్రజలుచేసే ప్రయత్నాలకు యీ ఒప్పందం తోడ్పడుతుంది. ప్రపంచ మార్కెట్‌లో వచ్చే ఆటుపోట్లు యిక క్యూబా చక్కెరను బాధించవు.

దక్షిణ అమెరికాలోని ఏకవస్తూత్పాదక ఆర్థిక వ్యవస్థలుగల యితర దేశాలు యీ ఒప్పందాన్ని చూసి, తమ సమస్యలను కూడా యిటువంటి ఒప్పందాలు పరిష్కరిస్తాయని తెలుసుకోగలవు. అప్పుడు అమెరికా పెట్టుబడిదార్ల గుత్తవ్యాపారానికి సవాలుయెదురౌతుంది. అమెరికా వర్గాల భయానికి యిదే కారణం.

(న్యూఏజ్ ఫిబ్రవరి 23)

సుప్రీమ్ సోవియట్ అధ్యక్షుడు ఐ. వి. స్పిరిడొనోవ్ నాయకత్వాన 13గురు సోవియట్ పార్లమెంటు ప్రతినిధులు మన దేశంలో ఇపుడు పర్యటించు తున్నారు. పాలమ్ విమానాశ్రయంలో వీరికి లోక్‌సభ స్పీకర్ హుకుంసింగ్ ప్రభృతులు స్వాగత మిస్తున్న దృశ్యం

"పాకిస్తాన్ క్రైస్తవులు వలసపోయినమాట వాస్తవమే : భుట్టో ఒప్పుకోలు

ఢాకా, ఫిబ్రవరి 26

ఈ మధ్య జరిగిన అల్లర్ల ఫలితంగా తూర్పు పాకిస్తాన్‌లోని మైమన్ సింగ్ జిల్లాలోని క్రైస్తవులు పదివేలమంది అస్సాంలోకి వలసపోయారని పాకిస్తాన్ విదేశాంగమంత్రి జడ్.ఎ. భుట్టో నేడు అంగీకరించారు.

భారతదేశ పత్రికలు వ్రాస్తున్నట్లు మరీ పెద్ద ఎత్తున పోలేదు కాని, మైమన్‌సింగ్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలోని క్రైస్తవులు సుమారు 10 వేలమంది సరిహద్దులను దాటి అస్సాంలోకిపోయారని ఆయనఅన్నారు.

ఈ విధంగా పెద్దఎత్తున వలసపోవడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం నిరసిస్తున్నదనీ, ఈ పద్ధతిని ఆపుచేయడానికి సాధ్యమయిన చర్యలన్నింటినీ ప్రభుత్వం తీసుకుంటుందని పత్రికా గోష్ఠిలో అన్నారు.

మైమన్‌సింగు అటవీప్రాంతంలో క్రైస్తవజనాభా 47 వేల మందిని, భారతదేశం నుండి ఇక్కడికి వచ్చిన ముస్లిం జనరద్దస్తీ ఫలితంగా 10 వేలమంది ఈరకంగా అస్సాంలోకి వలస పోయారని ఆయన చెప్పారు.

"వీరిలోకొంతమంది తిరిగివచ్చారు. మిగతావారుకూడా తిరిగిరావాలని మేము కోరుతున్నాం అన్నారు.

వారిని తిరిగిరమ్మని పాకిస్తాన్ ప్రభుత్వం ఎన్నిమార్లు విజ్ఞప్తిచేస్తున్నా వారిని తిరిగి రానీయకుండా భారత ప్రభుత్వం అడ్డుకొంటున్నది.

భారతదేశంనుండి ముస్లింలు పెద్దయెత్తున పాకిస్తాన్‌లోకి రావటం విచారకరం, భారత దేశంలోని ముస్లింలు కొంపా గోడూ కోల్పోయారు; కాని తూర్పు పాకిస్తాన్‌లోని అల్లరి మూకలను అదుపులోపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ పర్యటించి తగు చర్యలు తీసుకున్నారు.

1962 తర్వాత భారత దేశంనుండి 167 వేలమంది ముస్లింలు పాకిస్తాన్‌లోకి వలస వచ్చారు.

భారతదేశం అవలంబిస్తున్న లౌకికతత్వం వలన తమదేశంతోని ముస్లింలను వెళ్లగొట్టడం వల్లనే తూర్పుపాకిస్తాన్‌లో ఈ గొడవలు జరగడానికి కారణం.

బెంగాల్ శాసనసభలో వాకౌట్

కలకత్తా, ఫిబ్రవరి 26

జూనియర్ హైస్కూలు ఉపాధ్యాయుల ప్రతినిధులను కలుసుకోడానికి విద్యామంత్రి నిరాకరించినందున నేడు బెంగాల్ శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

కాశ్మీర్‌పై చర్చలు

తనకు సంతృప్తి నిచ్చాయని భుట్టో ప్రకటన

ఢాకా, ఫిబ్రవరి 26

అమెరికా చైనాల నడుమ మధ్యవర్తిత్వం నెరపడానికి పాకిస్తాన్ ఎటువంటి పాత్ర తనంతట తాను తీసుకోదని పాక్ విదేశాంగ మంత్రి జడ్.ఎ. భుట్టో నేడిక్కడ అన్నాడు. చైనా ప్రధాని, పాకిస్తాన్ అధ్యక్షుని మధ్య కాశ్మీర్ విషయమై జరిగిన సంభాషణలు తమకు సంతృప్తి కలిగించాయని అన్నాడు.

ఉభయదేశాలమధ్య విభేదాలను కొలగించడానికి, ఆ దేశాలు కోరినట్లయితే పాకిస్తాన్ ప్రభుత్వం తనవలుకుబడిని వినియోగిస్తుందని, గతవారం అధ్యక్షులు అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటనను శ్రీ భుట్టో దృష్టికి తీసుకురాగా "అలా అని పాకిస్తాన్‌ను అడేశాలు కోరాలిగా" అన్నాడు.

అయూబ్‌ఖాన్‌కు, చౌ ఎన్ లైకి మధ్య ఎటువంటి బేధాభిప్రాయం లేదా అని అడిగిన ప్రశ్నకు లేదు. "ప్రత్యేకంగా పత్రికాగోష్ఠి జరపవలసిన అవసరంలేదు" అన్నాడు.

పాకిస్తాన్ తన రక్షణార్థమే సన్నిహిత దేశాల సైనిక కూటాలలో ఉన్నదని అడేశ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తనతో చెప్పినదానిపై చైనా సంతృప్తివడిందని చౌ-ఎన్-లై అన్నమాటలను భుట్టో తిరిగి జ్ఞాపకంచేసి తామ ఆకూటాలలో తమ రక్షణకోసమే ఉన్నామని అన్నాడు.

స్నేహసంబంధాలు కలగివున్న ఒకపొరుగు దేశంగా చైనాను తాము పరిగణిస్తామనిచెప్పారు, పాకిస్తాన్‌నుండి సీటియాంగ్‌లోని కాష్‌గర్‌కు రోడ్డు నిర్మించే ప్రతిపాదన ఏమీ లేదని అన్నాడు. "ఏమయిన గిల్గిట్, హుంజాకొండ ప్రాంతప్రజలు చాలా పేదరికంలో వున్నారు. ఆ ప్రాంతానికి మరికొన్ని ఇతర ప్రాంతాలకు సంబంధాలు ఏర్పడితే ఆ ప్రజలు బాగుపడతారు' అన్నాడు.

ఈ ప్రాంతాలు పురాతన కాశ్మీర్ వాణిజ్య మార్గంలోనే వున్నాయి. అధ్యక్షులు అయూబ్‌ఖాన్, ప్రధాని చౌ-ఎన్-లైలు, భారత - పాకిస్తాన్‌సంబంధాల గురించి, ఈ మధ్య జరిగిన మత కల్లోలను గురించి క్లుప్తంగా చర్చించారని చెప్పి యింకా యిలా అన్నారు.

రెండవ ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభలోకి లాటిన్ అమెరికా దేశాలను తీసుకురావడాన్ని పాకిస్తాన్ బలపరుస్తుంది, ఆసియా-ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలవంటి సమస్యలనే లాటిన్ అమెరికా దేశాలు ఎదుర్కొంటున్నాయి.

రెండవ బాండుంగ్ మహాసభకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఏమయినా లాటిన్ అమెరికా దేశాలనుకూడా ఇందులోకి తీసుకురావాలంటే మహాసభ జరగడానికి కొంత ఆలస్యం జరుగుతుంది.

ముందుముందుగా జరిగే అనేక మహాసభలలో 2 వ బాండుగ్ మహాసభ ఒకటి.

చౌ-ఎన్-లై అయూబ్‌ఖాన్‌ల మధ్య జరిగిన సంభాషణలు, ముఖ్యంగా కాశ్మీర్ విషయమై వారు జరిపిన సంభాషణలపై పాక్ విదేశాంగమంత్రి భుట్టో తన సంతృప్తిని వెల్లడించారు.

సెంటో-సీటో కూటాలలో పాకిస్తాన్ తన రక్షణకోసమే ఉన్నదని చైనా అర్థం చేసుకొన్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. అని ఆయన అన్నాడు.

కాశ్మీర్ విషయమై చర్చించడానికి సమావేశమయిన భద్రతా సమితి సమావేశం నుండి పాకిస్తాన్ రిక్త హస్తాలతో తిరిగి వచ్చినదని భారత విద్యాశాఖ మంత్రి శ్రీ యమ్. సి. చాగ్లా అన్నమాటలు పూర్తి నిజంకాదని అన్నాడు. ఏదో విజయం సాధించామని భ్రమలతో తిరిగి వచ్చేదానికంటే రిక్తహస్తాలతో తిరిగి రావటమే మేలని అన్నాడు.

బ్రిటన్, అమెరికా, బెల్జియం దేశాలు ఈసారి పాకిస్తాన్‌ను బాహాటంగా బలపరిచాయి. సోవియట్ యూనియన్ యిదివరకటి అంత గట్టిగా భారత్‌ను సమర్థించలేదు.

ప్రశ్న: చైనా-పాకిస్తాన్‌ల మధ్య ఇప్పుడు ఒక అంగీకారం రుదిరిన దృష్ట్యా దక్షిణ వియత్నాం, లావోస్‌ల నుండి తన సైన్యాలను అమెరికా ఉపసంహరించుకోవాలనే చైనా ప్రతిపాదనను పాకిస్తాన్ బలపరుస్తుందా

భుట్టో, ఇద్దరు స్నేహితుల మధ్య కూడా కొన్ని విషయాలపై అభిప్రాయ భేదాలు వుండవచ్చు.

ప్రశ్న: సంచలీల ప్రాతిపదికపై చైనా-పాకిస్తాన్ దేశాలు స్నేహ ఒడంబడికను ఇంకా కుదుర్చుకోవలసి వున్నా ఉభయదేశాలు వాస్తవంగా స్నేహంగానే ఉంటున్నాయని నిన్న చౌ-ఎన్-లై అనటంలో ఆయన భావం ఏమిటి? భుట్టో. మొదటి బాండుగ్ మహాసభకు పాకిస్తాన్‌కూడాబలపరిచినది, గనుక అసలు ఆ ప్రశ్నే ఉదయించదు.

సత్యాగ్రహం ఉధృతమౌతోంది

శ్రీ విశ్వనాథం, శ్రీ వావిలాల గార్ల ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

ఎక్కువ సంఖ్యలో పెద్దరైతులు కూడా సత్యాగ్రహంలో పాల్గొనటంతో సత్యాగ్రహ ఉద్యమం తగినస్థాయి సందుకొన్నదని అఖిల పక్ష కార్యాచరణకమిటీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు నేడిచ్చిన ప్రకటన తెలియజేశారు.

నేడనవరిస్థు సత్యాగ్రహకమిటీ త్వరలో సత్యాగ్రహం ప్రారంభించటం ప్రస్తుతం జరుగుతున్న సత్యాగ్రహానికి తోడ్పడుతుందన్నారు.

శ్రీ గొట్టు లచ్చన్న, యితర నేడనరిస్థు సత్యాగ్రహ కమిటీ నాయకులతో తాను సంప్రదింపులు జరుపుతానని కూడా శ్రీ విశ్వనాథం తెలియజేశారు. సమన్వయం లేదనే ప్రశ్నే లేదనీ, కొంతమంది కాంగ్రెస్‌వారు కూడా సత్యాగ్రహంలో పాల్గొంటున్నారనికూడా శ్రీ విశ్వనాథం తెలియజేశారు.

పెద్ద రైతులు కూడా సత్యాగ్రహంలో పాల్గొనటం ఒక విశేషమనీ, పశ్చిమగోదావరిలో యిది సాధారణ విషయంగా ఉందనీ శ్రీ వావిలాల తెలియజేశారు.

అరెస్టు చేసిన సత్యాగ్రహులను ఎంత పొలం ఉందని పోలీసులు ప్రశ్నిస్తున్నారనీ, కేవలం వ్యవసాయ కార్మికులే సత్యాగ్రహంలో పాల్గొంటున్నారని ప్రభుత్వం చెప్పే వాదన సరియైనది కాదన్నారు. ప్రభుత్వంపై తీవ్రంగా జరుగుతున్న పోరాటమనీ, అందువలన యిందులో రహస్యమేమీ లేదన్నారు.

ఈ నాడు రైతులు కార్యాచరణ కమిటీ అజమాయిషీలో లేరనీ, సత్యాగ్రహం ఆపివేయమని కమిటీ చెప్పినా వాడు అందుకు సిద్ధంగా లేరనీ, రాజకీయ పార్టీల ప్రభావంలో కూడా లేరనీ, అదనపు భూమిస్తే చట్టం రద్దు అయ్యేవరకు, ఐదు భూములపంపకం అయ్యేవరకు సత్యాగ్రహం ఆగదనీ కూడా శ్రీ వావిలాల తెలియజేశారు.

తాడేపల్లిగూడెం, భీమవరం ప్రాంతాలలో పర్యటించి శ్రీ విశ్వనాథం, శ్రీ వావిలాలగార్లు నేడిచ్చటకు తిరిగి వచ్చారు.

భారత బానిసల చిత్రప్రదర్శన నాటికి లండన్‌లో బ్రిటిష్ విద్యామంత్రి ప్రారంభోత్సవం చేశారు

సత్యాగ్రహాన్ని బలపరుస్తూ వేలసంఖ్యలో ప్రజలప్రదర్శన

రాష్ట్రం నలుమూలల్లో సత్యాగ్రహోద్యమం ఉధృతి

మంగళగిరిలో రెండువేల మందితో గొప్ప వూరేగింపు

సత్యాగ్రహంపట్ల సానుభూతి తెలిపేందుకు పలుచోట్ల ప్రజా ప్రదర్శనలు

మంగళగిరి, ఫిబ్రవరి 26

గుంటూరుజిల్లా మంగళగిరి డిప్యూటీ తహశీల్దారు కార్యాలయం ముందు మొన్న జరిగిన సత్యాగ్రహంలో మంగళగిరి పట్టణ యువజన సంఘం. పట్టణబొగాకు కార్మిక సంఘం ఆత్మకూరు వడ్డేశ్వరం, కోలనుకొండ, కృష్ణాసిమెంటు కంపెనీలనుంచి 50 మంది సత్యాగ్రహులు పాల్గొన్నారు. ఇందులో 17 మంది మహిళలు కూడా పాల్గొన్నారు.

పట్టణ యువజనసంఘంనుంచి శ్రీ కంపా రంగారావు, శ్రీ సంగాని సాంబశివరావుగార్లు, పట్టణ బొగాకు కార్మికసంఘానికి శ్రీ కంపా కాయయ్య, శ్రీమతి వేల్పుల సుగుణగార్లు, కృష్ణాసిమెంటుకంపెనీనుంచి శ్రీ పాగోలు నారాయణ (కృష్ణాసిమెంటువర్కర్స్‌ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి)గారు, ఆత్మకూరు, కొలనుకొండ, వడ్డేశ్వరం గ్రామాలనుంచి శ్రీ ఎ. శివరామకృష్ణయ్యగారు, మంగళగిరి కర్మాణిక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కంపా వెంకటేశ్వర్లుగార్లు ఆయా దళాలకు నాయకత్వం వహించారు. 50 మంది సత్యాగ్రహులు ఉదయం 11 గంటలనుంచి సా. 5 గంటలవరకు పికెటింగ్ జరిపారు.

తన కార్యాలయం ముందు సత్యాగ్రహం జరుగుతుందని అని నోటీసుద్వారా తెలుసుకొని కూడా డిప్యూటీ తహశీల్దారు సత్యాగ్రహులు రాకముందే గత రెండు రోజులుగా క్యాంపుకు వెళుతున్నారు. ఈ రోజు కూడ తహసీల్దారు క్యాంపుకెళ్లారు. అయినా సత్యాగ్రహులు దృఢదీక్షతో కాలిలుదారు ఆఫీసు కరండాలో కూర్చొని సత్యాగ్రహం చేస్తున్నారు. 2 గంటలకు క్యాంపునుంచి తిరిగి వచ్చిన తహశీల్దారు తన ఆఫీసుకు యాభై గజాల దూరంవరకు వచ్చి తన ఆఫీసుముందు జరుగుతుండటంగూడా అక్కడినుంచే వెనక్కు తిరిగి వెళ్ళారు. కాలిలుదారు అమలవరించుకున్న ఎత్తుగడలను ప్రజలు వీక్షించుకుంటున్నారు.

సాయంత్రం 6గంటలనుంచిసత్యాగ్రహోద్యమానికి సామూహికగా రెండువేలమంది బొగాకు కార్మికులు బ్రహ్మాండమైన వూరేగింపు చేశారు. ఆనవాయితీగా పోలీసుబందోబస్తు ఏర్పడకుండా చూడటానికి, జంబర్లు పేదలకు పంచాలని, జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కార్మికులకిలాలు నూటికి ఐదరవై అయిదు శాతం పెంచాలని దిక్కులు పగిలేట్లు నినాదాలిస్తూ ఈ రెండువేల మంది కార్మికులు వూరేగారు. పట్టణ బొగాకు కార్మికసంఘం కార్యదర్శి శ్రీ కంపా కామయ్య, మంగళగిరి బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, కృష్ణాసిమెంటు వర్కర్సు ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ పాగోలు నారాయణ, బ్లాక్ ట్రేడ్ యూనియన్ అర్గనైజరు శ్రీ ఎ. శివరామకృష్ణయ్యగార్ల నాయకత్వాన ఈ వూరేగింపుజరిగింది. ఊరేగింపుఅనంతరంహాసుమంతు మిద్దెవద్ద బహిరంగసభ జరిగింది. ఈ సభకు శ్రీ కంపా కామయ్యగారు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, గుంటూరుజిల్లా ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి శ్రీకె. మల్లయ్యలింగం, యన్.టి.సి. రేడియో యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. హెచ్. వందనం, శ్రీ కంపా రంగారావు, శ్రీ కంపా వెంకటేశ్వర్లుగార్లు ఉపన్యసించారు. (పి. వి.)

బోడగుడిపాడు

నెల్లూరుజిల్లా కావలి తాలూకా బోడగుడిపాడు గ్రామంలో, 20 వ తేదీన బోడగుడిపాడు గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ వెలనేని చినమాలకొండయ్యగారి అధ్యక్షతన పేద రైతులు, వ్యవసాయ కార్మికుల సమావేశం జరిగింది. సమావేశమునకువ్యవసాయ కార్మిక శ్రీలు పాల్గొన్నారు. సమావేశములో దక్షిణ నెల్లూరుజిల్లా అఖిలపక్ష కార్యావరణ సమితి కన్వీనరు శ్రీ మోటుపోతుల శంకరయ్య, దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ పాపిరెడ్డి నర్సారెడ్డి, కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం, కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ బొలిగెర్ల గంగయ్యగార్లుకూడాపాల్గొన్నారు.

అమలాపురం

అమలాపురం (తూ. గో. జిల్లా) ఆర్. డి. ఓ. ఆఫీసువద్ద 17 వ తేదీన శ్రీ కుడిపూడి రామచంద్రరావు నాయకత్వాన సత్యాగ్రహం చేసిన దళాన్ని అరెస్టు చేసి సాయంకాలం తరలిపెట్టారు. ఈ దళం కొత్తరమూడిలో బయలుదేరి దారి పొడుగునా గ్రామాలలో ఊరేగింపులు సాగిస్తూ అమలాపురం వచ్చింది. దారిలో పెదపాలెంలో శ్రీ దంగేటి వీరాస్వామి అనే రైతుదళ నాయకునిచేత ఒక రూపాయి వుంచి, "ముందో-వెనుకో మేమూ వచ్చేవాళ్లమే పడవండి" అని పోత్సహించి పంపారు.

కొల్లాపురం

22 వ తేదీన శ్రీ సుంకన్న నాయకత్వాన అయిదు మంది దళము కొల్లాపురం తహశీలుముందు సత్యాగ్రహం చేశారు. ఈ తేదీ వరకు ఈనగరంలో సత్యాగ్రహం చేసినవారి సంఖ్య 53 మంది.

కొవ్వూరు

కొవ్వూరు తాలూకాఆఫీసువద్ద ఫిబ్రవరి 22 న ముప్పవరం పంచాయతీ గ్రామాలకు చెందిన 13 మంది సత్యాగ్రహం చేశారు. ఈ దళమప్పవరంలో బయలుదేరి పురుషోత్తపల్లి, శ్వరం, వాడపల్లి, తోగుమ్మి, నేమురూరు గ్రామాలమీదుగా ప్రచారం చేసుకుంటూ కొవ్వూరు చేరారు. దళ నాయకులు శ్రీ మారిశెట్టి గంగరాజు, శ్రీ జి. వీరరామయ్యలు.

సంద్యాల తాలూకాలో కొనసాగుతున్న సత్యాగ్రహదళం

కర్నూలుజిల్లా సంద్యాల తాలూకాలో 22 వ తేదీన 5 వ దళం 20 మందితో సత్యాగ్రహం చేసింది. పోలూరు, మంచాలకట్ట, తలముడిపి, గని, సంతజూటూరు, జిల్లెళ్ల గ్రామాలకుచెందిన 20 మంది సత్యాగ్రహం చేశారు. దళానికి శ్రీ మంచాలకట్ట రామచంద్రారెడ్డి నాయకత్వం వహించారు. సత్యాగ్రహులను అరెస్టుచేసి పాయంత్రం వదిలారు.

సత్యాగ్రహుల సంఖ్య నేటికి 126 దాకా పెరిగింది.

తిరువూరు

కృష్ణాజిల్లా తిరువూరుతాలూకా ఆఫీసులో గంపలగూడెం, కామేర, ఆనుములుంక, బింగాల గ్రామాలనుండి వచ్చిన రైతులు శ్రీ సువారపు జగన్మోహనరావు నాయకత్వమున సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహదళంలో 75 సంవత్సరాల కొండా రామయ్య, 60 సం. బొల్లారెడ్డి మల్లారెడ్డి, 65 సం. షేక్ నన్నే సాహెబ్ మొదలగు వృద్ధులుకూడావున్నారు.

అంతకుముందు రాత్రి గంపలగూడెంలో పై సత్యాగ్రహదళానికి వీడ్కోలు సందర్భంగా బహిరంగసభ జరిగింది. సభకుస్థానికన్యాయవాది శ్రీ కొల్లా నరసింహారావు అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పేట రామారావు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుంకర వీరభద్రరావుగార్లు సత్యాగ్రహ ఉద్యమ ఆశయాలను వివరించారు. సభానంతరము కృష్ణాజిల్లా దళం వారిచే బుర్రకథ చెప్పబడినది.

25 వ తేదీ 10 గంటలకు ఈటుకూరుగ్రామ యువజనసంఘ ఆధ్వర్యమున జిల్లాచేయకూలి బలరామయ్యగారి నాయకత్వమున యువజనజండాలతో 25 మంది యువకులు తిరువూరు తాలూకాఆఫీసుముందు సత్యాగ్రహం ప్రారంభించినారు.

ప్రజాభిప్రాయం మన్నించాలి

విజయనగరం మండల కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయనగరం, ఫిబ్రవరి 28

విజయనగరం రెండవ మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. సోమశేఖరరావుగారిలా ప్రకటిస్తున్నారు.

"అదనపుభూమి శిస్తురద్దు, జంబర్లు సత్వర వంపకం కోసం ఫిబ్రవరి 8 వ తేదీ నుండి రాష్ట్రంలో ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం విశాఖజిల్లా విజయనగరం తాలూకాలోనూ మీమని పట్టుం మొదలగు తాలూకాలోనూ ఉధృతం అయింది. ఫిబ్రవరి 8 వ తేదీ నుండి 19 వరకు విజయనగరంలో 2 పార్టీ సత్యాగ్రహంలో పిట్టంలోనున్న కార్మికసోదరులూ అనేక గ్రామాల నుండి రైతు సోదరులూవచ్చి పాల్గొన్నారు.

ఈ విధంగానే శ్రీకాకుళం జిల్లాలో అనేక కేంద్రములలో ప్రజలు పాల్గొనుచున్నారు.

ఇక నైనా ప్రభుత్వము మొండి పట్టును విడిచి, విడిచి పునరాలోచించుకొని ప్రజల ఆందోళన యింకా ఉధృతము దాల్చకముందు, ప్రజాభిప్రాయాన్ని మన్నించి సత్యాగ్రహుల కోర్కెలను మన్నించాలని ప్రార్థన"

ఒంగోలు

గుంటూరుజిల్లా ఒంగోలులో సబ్‌కలెక్టరు ఆఫీసువద్ద ఫిబ్రవరి 24 న తవనం చెంచయ్య ఎం. ఎల్. ఎ తాలూకా కమ్యూనిస్టు సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ పి. కోటయ్యగార్ల నాయకత్వాన 72 మందితో సత్యాగ్రహం జరిగింది.

సబ్‌కలెక్టరు ఆఫీసు మూతవేసినారు. దళసభ్యులు ఆఫీసు చుట్టూ తిరిగి నినాదాలు యిచ్చారు. 2½ గంటలకు ఆర్. డి. ఓ. వచ్చారు. శ్రీ చెంచయ్యగారు సత్యాగ్రహోద్దేశ్యాన్ని ఆర్. డి. ఓ. కు తెలియపర్చినారు.

అంతకుముందు మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటవరకు 200 మందితో వూరేగింపు జరిగినది.

అవనిగడ్డ

విడదవోలు, కాజ గ్రామముల నుండి 28 మంది మంత్రపాలెం పంచాయితీ అధ్యక్షులు శ్రీ దోనేపూడి దత్తుగారి నాయకత్వమున కాలినడకన అవనిగడ్డ తాలూకా ఆఫీసుముందు 24 వ తేదీ ఉదయం సత్యాగ్రహం చేశారు.

కృష్ణాజిల్లా అవనిగడ్డ బ్లాకు ప్రాంతంలో ప్రతి గ్రామాన, ప్రతియింట సత్యాగ్రహ నినాదం మారుమ్రోగుతోంది. అనేక నూతన గ్రామాలనుండి సత్యాగ్రహ శిబిరమునకు కొత్త దళాలు తమవంతు తేదీలకు ఎదురు చూస్తున్నారు. ప్రతిరోజు భారీలెక్కనుండి సత్యాగ్రహం అవనిగడ్డ తాలూకా ఆఫీసువద్ద జరుగుతోంది.

ఈ నెల 25 వ తేదీ ఉదయించిన నూతన శివారు గ్రామంనుండి 58 మంది కూలి రైతులతో ఒకదళం కాలినడకన రేవరేవలాడే ఎర్రజండాలతో; నినాదాల అట్టలతో "11 వ సత్యాగ్రహదళం" అనే పెద్దతోరణంతోబయలు దేరింది. ఈ దళ నాయకుడు శ్రీ అందే చిన జనయ్య, పేకనూరు, గుడేకు వారిపాలెం, ఐలయ మనదేయంటూ ముగిందాం. తదుపరి 1500 సత్యాగ్రహులు 10 దళాలుగా పికెటింగు జరిపి అరెస్టు అయ్యారు.

సత్యాగ్రహ సమీక్ష

ప్రస్తుతం జిల్లాలో మొత్తం 5 సెంటర్లలో సత్యాగ్రహ సమరం సాగుతున్నది. ఒక సెంటరు కరీంనగరంలో ప్రారంభమై సిరిల్ల, హుజూరాబాదు, పెబ్బటపల్లి, సుల్తానాబాదు తాలూకాలకు వారంరోజులలో యీ సమరం ప్రాకింది. రోజు ఒకదళంతో ప్రారంభమై 8-10 దళాలు సత్యాగ్రహం చేస్తున్నారు. 10 మంది సభ్యులతో ప్రారంభమై 150-280 వరకు ఒక్కొక్కరోజు సత్యాగ్రహుల సంఖ్య పెరిగింది. జిల్లాలో మొత్తం ఇంతవరకు పాల్గొన్న సత్యాగ్రహులసంఖ్య నాలుగువేలకు మించింది. ఒక్క కరీంనగరంలో 3000 మంది సత్యాగ్రహులు పాల్గొన్నారు. ఇందులో అరెస్టు అయినవారి సంఖ్య 2572. ఇంతవరకు కరీంనగరంలోరెండుసార్లు రైతుకూలీలప్రదర్శనలు జరిగాయి. శ్రీ బద్దం ఎల్లారెడ్డి సత్యాగ్రహంలో 15 మంది పాల్గొన్నారు. ఈ సత్యాగ్రహ దళానికి జనవోలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాలకాయల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు శ్రీ పాలకాయల నరశింహారావుగార్లు నాయకత్వం వహించారు.

నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యస్. ఎం. ఖాసిం నాయకత్వాన 22 వ తేదీన నందికొట్కూరు తాలూకాఆఫీసు వద్ద సత్యాగ్రహం చేసిన 9 మంది అరెస్టు చేయబడి, తరువాత విడుదల చేయబడ్డారు.

చింతలగిరివారి ఖండ్రిక

19 వ తేదీన కావలి తాలూకా బోగోలు తాలూకా చింతలగిరివారి ఖండ్రికలో శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సత్యాగ్రహాన్ని సమర్థిస్తూ బహిరంగసభ జరిగింది. శ్రీ మెరుపు వెంకయ్య మోటుపోతుల శంకరయ్య, శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్యగార్లు ప్రసంగించారు.

పొదిలి తాలూకాలో ఆరవరోజు సత్యాగ్రహం

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా తహశీలు వారు కార్యాలయం ఎదుట మర్రిపూడి, రేగలగడ్డ గ్రామాలదళం 22 వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ గట్టువల్లి సుబ్రహ్మణ్యం, శ్రీ వి. గురవారెడ్డిగారలనాయకత్వమున 35 మందితో సత్యాగ్రహం జరిగింది. సత్యాగ్రహులు 21 వ తేదీ సాయంత్రం బయలుదేరి 9మైళ్ళ కాలినడకన నడిచివచ్చారు. సత్యాగ్రహములో 60 సం॥ వృద్ధులు మొదలు 20 సం॥ వయస్సుగలిగిన వారు పాల్గొన్నారు. పెద్ద పెద్ద రైతులు సత్యాగ్రహములో పాల్గొనుట ఒక ప్రత్యేక విశేషం.

నెల్లూరు

కోవూరు తాలూకా తలమంచి గ్రామంనుండి 35 మంది, గూడూరు తాలూకా కోటగ్రామం నుండి 5 మంది మొత్తం 40 మంది 28 న నెల్లూరు కలెక్టరు ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు. ఈ దళంలో నాటకం కమలమ్మ అను 50 ఏండ్లవృద్ధురాలు మధ్యాహ్నం 1 గంట వరకు ఎండలో నిలబడి నినాదాలు యిస్తూనేవున్నది. తలమంచి గ్రామ కమ్యూనిస్టునాయకుడు కోవూరు తాలూకా వ్యవసాయకూలీ సంఘ నాయకుడు శ్రీ ముత్యాల చిదంబరం పుదయంనుండి మధ్యాహ్నంవరకు ప్రజలనుద్దేశించి సత్యాగ్రహవుద్దేశ్యాలను గూర్చి ఏకధాటిగా బాకాలో ఉపన్యసించడం ప్రజల నాశ్చర్యపరచింది.

కర్నూలు

కర్నూలు జిల్లాకలెక్టరు ఆఫీసుముందు ఫిబ్రవరి 22 న బొల్లవరంగ్రామ సత్యాగ్రహదళం వారు పంచాయితీ అధ్యక్షులు శ్రీ నీలం రామదాసుగారి నాయకత్వాన సత్యాగ్రహం జరిపారు. దళంలో 10 మంది పాల్గొన్నారు. వారిని పోలీసుస్టేషనుకు తీసుకొనివెళ్లి తర్వాత వదిలి పెట్టారు.

తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు అదే ఆఫీసు ముందు గూడూరు గ్రామ సత్యాగ్రహదళం 6 మంది శ్రీ నర్సప్పగారి నాయకత్వాన సత్యాగ్రహంజరిపారు. పికెటింగ్ సాగిస్తుండగా వారినికూడా పోలీసులు అరెస్టుచేసి తీసుకొని వెళ్లి అ సాయంత్రం వదలి పెట్టారు.

నెల్లూరులో 22 వ తేదీ సత్యాగ్రహ విశేషాలు

ఫిబ్రవరి 22 వ తేదీన నెల్లూరులో కోవూరు తాలూకా లేగుంటపాడు గ్రామ వాస్తవ్యులు సత్యాగ్రహం జరిపారు. ఈ దళంలో ముప్పయిమంది పాల్గొన్నారు. లేగుంటపాడు గ్రామంనుండి కలెక్టరు ఆఫీసు వరకు దప్పళాలవాద్యాలతో వూరేగింపు సాగింది వీరికి శ్రీ గునుపాటి రామచంద్రయ్య, శ్రీ కొల్లుకుదురు లాజగోపాల్, శ్రీ చీకిరెడ్డి ఆదిశేషారెడ్డిగారలు నాయకత్వం వహించారు. సత్యాగ్రహులను కలెక్టరు ఆఫీసు వరండాలోనికి పోనీయలేదు. అయినా సత్యాగ్రహం సత్యాగ్రహులు మండు టెండలోనే నినాదాలిస్తూ నిలబడ్డారు. మధ్య మధ్యలో గునుపాటి రామచంద్రయ్య, టి. రాయప్ప, జెన్నాకోటయ్యగారలు చాలసార్లుప్రసంగించారు. నినాదాలు, పువ్వాయాసాలు ఆపినప్పుడు విడువకుండా దప్పళ వాయిద్యం వుండడం, ఆఫీసు గుమాస్తాలందరూ యీ వాయిద్యాన్ని చూచేందుకు రావడం నేటి విశేషం. (పి. వి.)

కొత్తపేట

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటలోతాలూకా కచ్చేరి వద్ద గత నాల్గురోజులుగా జరుగుతున్న సత్యాగ్రహం నిన్న కూడా కొనసాగింది. ముందుగా పట్టణంలో పెద్దవూరేగింపు జరిగింది. అనంతరం పుష్పేటికుర్రు బ్లాక్ కమ్యూనిస్టు కమిటి సభ్యుడు శ్రీ ఒడుగేటి పొలుగారి నాయకత్వాన 30 మంది సత్యాగ్రహులు తాలూకా కచ్చేరి ఆవరణలోకి నినాదాలిచ్చుకుంటూ ప్రవేశించి సత్యాగ్రహం చేశారు.

అవనిగడ్డ

20 వ తేదీన కొడాలి సెంటర్‌నుంచి వూరేగింపుతో 15 మైళ్ళు కాలినడకను అవనిగడ్డ తాలూకా ఆఫీసుకు వచ్చి. 32 మంది. శ్రీ సూరపనేని శేషగిరిరావు, (తాడేపల్లివంచాయతీ అధ్యక్షులు) కొత్తపల్లి విశాల సహకార పరపతి సంఘ అధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావుగార్ల నాయకత్వమున సత్యాగ్రహం చేశారు. వీరిని అరెస్టుచేసి సాయంత్రం వదలి వేశారు.

చిలకసరస్సులో కాగడాల ప్రదర్శన

మత్స్యకారుల సమ్మె సందర్భంగా

కటక్, ఫిబ్రవరి 25

చిలక మత్స్య కార్మికుల సంఘానికి చెందిన 3 వేలమంది మత్స్యకారులు చిల్కా సరస్సులో అద్భుతమైన కాగడా ప్రదర్శన చేశారు. 700 బోట్లుపైన కాగడాలు జ్వాజ్వలమానంగా వెలుగుతుంటే నేలపై మన్నుకారులు జరిపిన ప్రదర్శన మరువరాని దృశ్యంగా ఉందని ప్రెసిడెన్సీ సర్కిల్ విలేకరి వ్రాస్తున్నారు.

చేపలకు ఇన్సురెన్సు ధరగిట్టుబాటుగా లేదని, వలపీయటానికి రుణాలివ్వాలని, విద్య, వైద్య సదుపాయాలు కలుగచేయాలని, తదితర డిమాండ్లపై సమ్మె చేస్తున్న సందర్భంగా ఈ ప్రదర్శన జరిపారు. పీస జరిపిన ఒకరోజు సమ్మె పరిపూర్ణంగా కలక్తా మార్కెట్‌లో ఎక్కడా చేప దొరకలేదు.

భారతదేశంలోకల్లా చిల్కా సరస్సు పెద్దది. కలక్తాకు ఈ సరస్సునుండే అత్యధికభాగం చేపసప్లయి అవుతుంది.

ప్రదర్శన ముగిసిన కాసుపాత 5 వేల మందితో బహిరంగసభ జరిగింది.

చిల్కా మత్స్యకారుల యూనిట్ అధ్యక్షులు శ్రీ రామచంద్రరామ్ అధ్యక్షత వహించిన ఈ సభలో లోక్‌సభ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఉదయకాల్ మిశ్రా, శాసన సభ్యులు శ్రీ లక్ష్మణ్‌మహాపాత్రో, ఒరిస్సా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దుర్గాచరణ్‌మహంతి, ఒరిస్సా శాసనసభ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గంగాధర్ పైత్రే ప్రసంగించి చేశారు.

కార్మికుల హక్కులు, కోర్కెల సాధనకై చిల్కా మత్స్యకారుల సంఘాన్ని పటిష్టం చేయవలసిన అవసరాన్ని వారు ఉద్బోధించారు.

మార్కాపురం తాలూకాలో సత్యాగ్రహ ప్రగతి

60 సం॥ పైబడ్డ స్త్రీలుకూడా దళాలలో చేరిక

మార్కాపురం, ఫిబ్రవరి 26

కర్నూలుజిల్లా మార్కాపురం తాలూకాలో సత్యాగ్రహం ఫిబ్రవరి10వతేదీనప్రారంభమైంది. ఇంతవరకు అనగా 22 వ తేదీకి 533 మంది మార్కాపురం డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో సత్యాగ్రహం చేసిన వారిలో 50 మంది 60 సంవత్సరములకు పై బడ్డవారు, 10 మంది స్త్రీలు ఐదులాయిచెర్వు గ్రామాలు ఊరేగుతూ ఈ దళం అవనిగడ్డకు ఉదయం 10 గంటలకు చేరింది. దారి పొడవున రైతులు, కూలీల దళాలకు పూలమాలలు వేసి సత్కరించారు అవనిగడ్డ చేరే వరకు దళంవెంట ఊరేగింపుగా బయలుదేరిన జనం 4 వందలున్నారు. దళానికి అవనిగడ్డలో బ్లాకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు ఎదురేగి స్వాగతం చెప్పారు.

సాయంత్రం 2 గంటలవరకు పికెటింగు జరిగింది. పోలీసువారు సాయంత్రం 3 గంటలకు దళంలోని 53 మందిని కిష్టదిలోకి తీసుకుని సాయంత్రంవరకు వుంచి విడిచిపెట్టారు.

* * *

19 వ తేదీన కరీంనగరం కలెక్టరు ఆఫీసు ముందు 8 సత్యాగ్రహదళాలు ఒకటివెనక ఒకటి మొత్తం 85 మంది సత్యాగ్రహం చేశారు. ఇందులోబొమ్మెనపల్లి,సదానివపల్లెగ్రామరైతులు యెక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు కొందరు చద్దులతో, కొందరు బియ్యం తెచ్చుకొని యిప్పుడు వంటలు చేసుకొంటు సత్యాగ్రహం చేస్తున్నారు. నేటి సత్యాగ్రహ దళాలకు జిల్లా సమితి సభ్యులు శ్రీ దేశిక మల్లయ్య (బొమ్మెనపల్లి) గారు నాయకత్వం వహించారు అందరు అరెస్టు చేయబడి సాయంత్రం విడుదల చేయబడ్డారు. నేటి సత్యాగ్రహములో విశేషం ఒక విద్యార్థి పాల్గొనడము. అతడిపేరు బద్రం వెంకటరెడ్డి. మొగోలపురం.వయస్సు సుమారు 12 సంవత్సరాలు. 7 వ తరగతి విద్యార్థి. అతడు ముందుండి నినాదాలిస్తూ తన దళాన్ని నడిపాడు.

మంగళగిరిలో 4 వ రోజు సత్యాగ్రహం

గుంటూరుజిల్లా మంగళగిరి డిప్యూటీ తహశీలుదారు కార్యాలయముందు 20వ తేదీన (నాల్గవరోజు) సత్యాగ్రహం జరిగింది. సత్యాగ్రహంలో 15 మంది పాల్గొన్నారు. ఈ సత్యాగ్రహ దళానికి జనవోలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాలకాయల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు శ్రీ పాలకాయల నరశింహారావుగార్లు నాయకత్వం వహించారు.

నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యస్. ఎం. ఖాసిం నాయకత్వాన 22 వ తేదీన నందికొట్కూరు తాలూకాఆఫీసు వద్ద సత్యాగ్రహం చేసిన 9 మంది అరెస్టు చేయబడి, తరువాత విడుదల చేయబడ్డారు.

చింతలగిరివారి ఖండ్రిక

19 వ తేదీన కావలి తాలూకా బోగోలు తాలూకా చింతలగిరివారి ఖండ్రికలో శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సత్యాగ్రహాన్ని సమర్థిస్తూ బహిరంగసభ జరిగింది, శ్రీ మెరుపు వెంకయ్య మోటుపోతుల శంకరయ్య, శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్యగార్లు ప్రసంగించారు.

పొదిలి తాలూకాలో ఆరవరోజు సత్యాగ్రహం

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా తహశీలు వారు కార్యాలయం ఎదుట మర్రిపూడి, రేగలగడ్డ గ్రామాలదళం 22 వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ గట్టువల్లి సుబ్రహ్మణ్యం, శ్రీ వి. గురవారెడ్డిగారలనాయకత్వమున 35 మందితో సత్యాగ్రహం జరిగింది. సత్యాగ్రహులు 21 వ తేదీ సాయంత్రం బయలుదేరి 9మైళ్ళ కాలినడకన నడిచివచ్చారు. సత్యాగ్రహములో 60 సం॥ వృద్ధులు మొదలు 20 సం॥ వయస్సుగలిగిన వారు పాల్గొన్నారు. పెద్ద పెద్ద రైతులు సత్యాగ్రహములో పాల్గొనుట ఒక ప్రత్యేక విశేషం.

నెల్లూరు

కోవూరు తాలూకా తలమంచి గ్రామంనుండి 35 మంది, గూడూరు తాలూకా కోటగ్రామం నుండి 5 మంది మొత్తం 40 మంది 28 న నెల్లూరు కలెక్టరు ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు. ఈ దళంలో నాటకం కమలమ్మ అను 50 ఏండ్లవృద్ధురాలు మధ్యాహ్నం 1 గంట వరకు ఎండలో నిలబడి నినాదాలు యిస్తూనేవున్నది. తలమంచి గ్రామ కమ్యూనిస్టునాయకుడు కోవూరు తాలూకా వ్యవసాయకూలీ సంఘ నాయకుడు శ్రీ ముత్యాల చిదంబరం పుదయంనుండి మధ్యాహ్నంవరకు ప్రజలనుద్దేశించి సత్యాగ్రహవుద్దేశ్యాలను గూర్చి ఏకధాటిగా బాకాలో ఉపన్యసించడం ప్రజల నాశ్చర్యపరచింది.

కర్నూలు

కర్నూలు జిల్లాకలెక్టరు ఆఫీసుముందు ఫిబ్రవరి 22 న బొల్లవరంగ్రామ సత్యాగ్రహదళం వారు పంచాయితీ అధ్యక్షులు శ్రీ నీలం రామదాసుగారి నాయకత్వాన సత్యాగ్రహం జరిపారు. దళంలో 10 మంది పాల్గొన్నారు. వారిని పోలీసుస్టేషనుకు తీసుకొనివెళ్లి తర్వాత వదిలి పెట్టారు.

తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు అదే ఆఫీసు ముందు గూడూరు గ్రామ సత్యాగ్రహదళం 6 మంది శ్రీ నర్సప్పగారి నాయకత్వాన సత్యాగ్రహంజరిపారు. పికెటింగ్ సాగిస్తుండగా వారినికూడా పోలీసులు అరెస్టుచేసి తీసుకొని వెళ్లి అ సాయంత్రం వదలి పెట్టారు.

నెల్లూరులో 22 వ తేదీ సత్యాగ్రహ విశేషాలు

ఫిబ్రవరి 22 వ తేదీన నెల్లూరులో కోవూరు తాలూకా లేగుంటపాడు గ్రామ వాస్తవ్యులు సత్యాగ్రహం జరిపారు. ఈ దళంలో ముప్పయిమంది పాల్గొన్నారు. లేగుంటపాడు గ్రామంనుండి కలెక్టరు ఆఫీసు వరకు దప్పళాలవాద్యాలతో వూరేగింపు సాగింది వీరికి శ్రీ గునుపాటి రామచంద్రయ్య, శ్రీ కొల్లుకుదురు లాజగోపాల్, శ్రీ చీకిరెడ్డి ఆదిశేషారెడ్డిగారలు నాయకత్వం వహించారు. సత్యాగ్రహులను కలెక్టరు ఆఫీసు వరండాలోనికి పోనీయలేదు. అయినా సత్యాగ్రహం సత్యాగ్రహులు మండు టెండలోనే నినాదాలిస్తూ నిలబడ్డారు. మధ్య మధ్యలో గునుపాటి రామచంద్రయ్య, టి. రాయప్ప, జెన్నాకోటయ్యగారలు చాలసార్లుప్రసంగించారు. నినాదాలు, పువ్వాయాసాలు ఆపినప్పుడు విడువకుండా దప్పళ వాయిద్యం వుండడం, ఆఫీసు గుమాస్తాలందరూ యీ వాయిద్యాన్ని చూచేందుకు రావడం నేటి విశేషం. (పి. వి.)

కొత్తపేట

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటలోతాలూకా కచ్చేరి వద్ద గత నాల్గురోజులుగా జరుగుతున్న సత్యాగ్రహం నిన్న కూడా కొనసాగింది. ముందుగా పట్టణంలో పెద్దవూరేగింపు జరిగింది. అనంతరం పుష్పేటికుర్రు బ్లాక్ కమ్యూనిస్టు కమిటి సభ్యుడు శ్రీ ఒడుగేటి పొలుగారి నాయకత్వాన 30 మంది సత్యాగ్రహులు తాలూకా కచ్చేరి ఆవరణలోకి నినాదాలిచ్చుకుంటూ ప్రవేశించి సత్యాగ్రహం చేశారు.

అవనిగడ్డ

20 వ తేదీన కొడాలి సెంటర్‌నుంచి వూరేగింపుతో 15 మైళ్ళు కాలినడకను అవనిగడ్డ తాలూకా ఆఫీసుకు వచ్చి. 32 మంది. శ్రీ సూరపనేని శేషగిరిరావు, (తాడేపల్లివంచాయతీ అధ్యక్షులు) కొత్తపల్లి విశాల సహకార పరపతి సంఘ అధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావుగార్ల నాయకత్వమున సత్యాగ్రహం చేశారు. వీరిని అరెస్టుచేసి సాయంత్రం వదలి వేశారు.

నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యస్. ఎం. ఖాసిం నాయకత్వాన 22 వ తేదీన నందికొట్కూరు తాలూకాఆఫీసు వద్ద సత్యాగ్రహం చేసిన 9 మంది అరెస్టు చేయబడి, తరువాత విడుదల చేయబడ్డారు.

చింతలగిరివారి ఖండ్రిక

19 వ తేదీన కావలి తాలూకా బోగోలు తాలూకా చింతలగిరివారి ఖండ్రికలో శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సత్యాగ్రహాన్ని సమర్థిస్తూ బహిరంగసభ జరిగింది, శ్రీ మెరుపు వెంకయ్య మోటుపోతుల శంకరయ్య, శ్రీ అన్నలూరు వెంకటసుబ్బయ్యగార్

రేడియో

శనివారం, ఫిబ్రవరి 29

శక 1885 ఫాల్గుణ 10

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6.30 సుప్రభాతం; 6.35 ప్రసార విశేషాలు; 6.40 అం. వా; 6.45 కర్తరంగని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం; 6.55 హరి కీర్తిముక్తావళి; 7.00 తె. వా; 7.15 సంగీత శకలం; 7.30 వాద్యబృందం; 8.00 అం. వా; 8.15 ప్రాంజలి; 8.30 తె. అ.వా. అక్కి; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. కిలే; 1.00 కేతికొయ్య కళాలు; 1.30 వార్తలు - వాత్యాలు; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 హై. వి. వలె; 2.10 పౌనర్మిల్లు; 3.00 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా; 6.15 నేటి విశేషం; 6.20 గ్రామస్థులకు; 7.00 తె. వా; 7.15 గ్రామస్థులకు; 7.30 మన సాంఘిక వైతాళికులు - కందుకూరి వీరేశలింగం పంతులు: తెలికిచర్ల వెంకటరత్నం (ప్రసంగం); 7.40 గానమధుర; 8.00 సిల్మీసంగీతం; 8.30 డి. కిలే; 8.40 లలితసంగీతం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 అంగ్లమున; 9.25 పల్లెపాట; 9.30 డి. కిలే; 11.00 అం. వా; 11.05 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం: 6.30 సుప్రభాతం, కార్యక్రమ వికరణ; 6.40 అం. వా; 6.45 వి. కిలే, 6.55 సూక్తిముక్తావళి; 7.00 తె. వా; 7.15 వి. కిలే; 7.30 బృందగానం; 7.45 జయారే; 8.00 అం. వా; 8.15 వి. వలె; 8.30 వి. వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 వి. కిలే; 1.30 వాద్యచిత్రం; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 హై. వి. వలె; 2.10 ఉ. వా; 2.20 హై. వి. వలె; 2.30 సమాప్తి.

3.30 బాలానందం; 4.00 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా; 6.15 ప్రస్తుతాంశం; 6.20 నవరస (ఉర్దూ); 7.00 తె. వా; 7.15 హిందీ శాస్త్రీయ సంగీతం - అల్లాఖాన్ మేర: విష్ణు స్వరూప్ (హిందీ ప్రవచనం); 7.25 గ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 7.30 హై. వి. వలె; 7.40 చిత్రసీమ; 8.00 ప్రసంగం (ఉర్దూ); 8.10 హై. ఎ. వలె; 8.30 వి. కిలే; 8.40 విరామసంగీతం; 8.45 పరిచయపత్రం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 వి. కిలే; 11.00 అం. వా; 11.05 సమాప్తి - జనగణమన.

తిరుపతి

252.1 మీ (1190 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9.30 వరకు

39.42 మీ (7615 కి.హెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఎ. వలె; 7.45 సమాప్తి.

60.02 మీ (4990 కి.హెర్ట్జ్.)

8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కి.హెర్ట్జ్)

[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 3.00 వీణ; 3.30 సమాప్తి.

3.30 హై. ఎ. వలె; 4.00 సమాప్తి.

సాయంత్రం: 6.00 హై. ఎ. వలె; 6.20 గ్రామస్థులకు 7.00 తె. వా; 7.15 గ్రామస్థులకు; 7.30 వి. కిలే. 7.40 హై. ఎ. వలె; 8.00 వీణ; 8.30 హై. ఎ. వలె; 8.15 అంగ్లమున; 8.25 విరామసంగీతం; 9.30 హై. ఎ. వలె; 11.05 సమాప్తి-జనగణమన.

మద్రాస్ - బి

ఉదయం: 6.40 అం. వా; 6.45 మంగళగానం; 7.00 తె. వా; 7.15 సంస్కృత కార్యక్రమం; 7.30 అర్. ఏడుమలై; 8.00 అం. వా; 8.15 వమా. సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 మ. ఎ. వలె; 1.30 అం. వా; 1.40 గీతమంజరి; 1.50 తె. వా 2.00 సమాప్తి.

3.30 పిల్లలకు (తమిళం); 4.20 పిల్లలకు (అంగ్లం); 5.00 సమాప్తి.

211.3 మీ (1420 కి.హెర్ట్జ్)

60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా; 6.05 మ. ఎ. వలె; 6.20 వాతావరణ మాదవ. స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (అంగ్లం); 6.30 కార్యక్రమ వివరణ (తమిళం); 6.35 వేణువు; 7.00 తె. వా; 7.15 సంగీతమాల; 7.30 రేడియో నాటకోత్సవం: ప్రవాహం (తమిళ నాటిక); 8.30 అర్. ఏడుమలై; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 అంగ్లమున; 9.30 అంగ్లప్రసంగం; 9.40 విరామసంగీతం; 9.45 పాశ్చాత్యసంగీతం; 11.05 సమాప్తి - జన గణమన.

కృష్ణాజిల్లావీరవల్లిసంవాయతీలో 1963-64లో అన్నిరకములైన పన్నులు మాటికి నూరు పాళ్ళు ఫిబ్రవరి 12 వ తారీకుకు పూర్తిగా వసూలుచేశారు.

నేను దేశంలోని విశ్వవిద్యాలయాలకు మేర్పరుచున్న చిక్కు లన్నింటికి మూలం ఆర్థిక వసన్యేనని శ్రీ పి. వి. రామస్వామి అయ్యర్ చెప్పారు.

కార్మిక నాయకుల నిరాహార దీక్ష సమాప్తి

విశాఖపట్నంలో కార్మిక ప్రదర్శన

విశాఖపట్నం, ఫిబ్రవరి 28

దేశవ్యాపిత కార్మిక కార్యాచరణ కౌన్సిల్ పట్టుంలో భాగంగా బుక్కుడ హార్బర్, పోర్టు వర్కర్స్ యూనియన్ కార్యాలయంవద్ద కార్మిక నిరాహారవ్రతం జరిగింది. సమాప్తి రోజున గొప్ప పూరేగింపు, సభకూడా జరిగింది.

శిబిరంలో 20 వ తేదిన 3 రోజులపాటు నిరాహార వ్రతం ప్రారంభించిన శ్రీయుతులు యు.వి.శ్రీధరం, కె. గురుమూర్తి, జలాలుద్దీన్, వి. కృష్ణారావుగారలకు తోడుగా 20 వ తేదీన 8 మంది కార్మికులు, 21 వ తేదీన 9 మంది, 22 వ తేదీన 26 మంది ఒకరోజు నిరాహార వ్రతం చేశారు. మొత్తం 46 మంది కార్మిక కార్యకర్తలు యీ మూడు రోజులలోనూ నిరాహార వ్రతంలో పాల్గొన్నారు.

రోజూ వేలాది ప్రజలు, కార్మికులు నిరాహారవ్రతులను సందర్శించి, ఎ. ఐ. టి. యు. సి. రూపొందించిన ప్రజా కోర్కెలను తెలుపుకొన్నారు. 20వ తేదీ ఉదయం ఆస్పత్రి, మెడికల్ కాలేజీ కార్మిక స్త్రీ, పురుషులు వందల సంఖ్యలో శ్రీ కె. గురుమూర్తిగారిని తమ యూనియన్ కార్యాలయంనుండి పురవీధులవెంట పూరేగింపుతూ శిబిరానికి తీసుకు వచ్చారు. ఆ సాయంత్రం ఆస్పత్రి మెడికల్ మున్సిపల్ కార్మికులు పూరేగింపు జరిపారు. వారి నుద్దేశించి శ్రీయం. శ్రీధరమూర్తికర్మ మాట్లాడాడు.

దీనితో హార్బర్ కార్మికులలో వంటలనం బయలుదేరింది. 21 వ తేదీ సాయంత్రం డ్యూటీ తర్వాత పోర్టువర్క్‌షాప్‌నుండి పోర్టు ప్రాంతంలో పూరేగుతూ వర్క్‌షాప్ కార్మికులు నిరాహారవ్రతశిబిరంచేరుకొని, మూరురోజులూ దీక్ష వహించుతున్న నభుగు నాయకులను పూలదండలతో ముంచెత్తారు. కాలేజీ, మున్సిపల్ కార్మికులుకూడా వారి తర్వాతవూరేగింపుగా శిబిరానికి చేరుకొన్నారు. ఆ రెండు సమావేశాలలోనూ శ్రీ భద్రమూర్తిగర్మ మాట్లాడాడు.

22వ తేదీ శనివారం సాయంత్రం హార్బర్ పోర్టు వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి బయలుదేరిన బ్రహ్మాండమైన పూరేగింపులో హార్బర్, హాస్టల్, రిక్షా, సీవర్యార్డు, హాస్పిటల్, మెడికల్ కాలేజీ, ఐ. డి. ఆస్పత్రి కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్టేడియంకు ఈ పూరేగింపుచేరిన తర్వాత సభజరిగింది. నిరాహారవ్రతులందరు సభికులకు పరిచయం చేయబడ్డారు.

శ్రీ వై. విజయకుమార్‌గారధ్యక్షత వహించిన యీ సభలోనే నిరాహారవ్రత విరమణ జరిగింది. ఈ సమాజంలో గుర్తుపెట్టబడిదారులు ధరలను యెలాగ నిర్ణయించే స్థితిలో వున్నారో సంఖ్యా వివరాలతో కళ్ళకు కట్టినట్లు శ్రీ వై. విజయకుమార్ ప్రసంగించారు. గుర్తుపెట్టబడుల ఈ ప్రాబల్యం తొలగించడంకోసమే ఎ.ఐ.టి.యు.సి.ఆధ్వర్యంలోని యీ పోరాటం కార్యక్రమాన్ని తలపెట్టాం. కార్మికులు ఐక్యంగా యీ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు.

ప్రముఖ కాంగ్రెస్‌వాది, కార్మిక నాయకులు అయిన శ్రీ బుద్ధిరాజు శ్రీశైలమల్లికార్జునరావు సభకు హాజరై తమ రాష్ట్రీయ లు వేరైనా కార్మిక సమస్యలపై ఐక్యంగా కలిసి పని జేయాల్సివుందనీ, కార్మికులు యీ అందోళనలో ఐక్యంగా పాల్గొనాలనీ తెలిపారు.

నిరాహారవ్రతులకు నాయకత్వం వహించిన శ్రీ యం. వి. భద్రంగారుకూడా మాట్లాడారు. గత తొడాదిగా జరిగిన దేశవ్యాపిత అందోళనలను సమీక్షచేసి కార్మికులు ఐక్యంగా పోరాడితే తమ కోర్కెలను సాధించుకోగలమనీ యీరోజు తీర్చ డింద వి అయ్యవన్నారు. (వి. వి.)

అనపర్తి కార్మికుల్లో అపూర్వ సంచలనం

అనపర్తి, ఫిబ్రవరి 28

నిరాహారదీక్ష వహించిన ఆంధ్రప్రదేశ్ ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ కార్యకర్తలైన శ్రీ యం తులు వనం వెంకటస్వామి (ట్రాం కార్యదర్శి), కాడిపత్తిరెడ్డి (అర్హనైజరు) సత్తి నారాయణ రెడ్డి, బొజ్జా గనిరాజు, షేక్ అహమ్మదాలీ, పీర్ల బాపిరెడ్డి, ఎడుగుల లచ్చన్న, పీరం ముసయ్య గార్లకు నిన్న సాయంకాలం ఫ్యాక్టరీలో పనిచేయు కార్మికులు ఘనమైన సన్మానం చేశారు.

దీక్ష విరమించిన కార్యకర్తలకు శ్రీ సత్తి ఆదయ్య, డాక్టర్ మల్లెడి సత్యనారాయణరెడ్డి గార్లు పండ్లరసం ఇవ్వడంతో కార్యక్రమం ప్రారంభమై 1500 మందికార్మికులు కార్యకర్తలను ఉరేగింపుగా వారి యింట్లవద్ద వదలినారు.

మూరురోజులు కార్మికులు క్యాంటీన్‌లో టిఫిన్, కాఫీ తీసుకొనుట మానివేసినారు. రాత్రింబవళ్ళు నిరాహారదీక్ష చేస్తున్నప్రాంతం తిరునాళ్ళఅయి కార్మికులతోబాటు గ్రామప్రజా సీకం చూచి తమ సానుభూతిని ప్రకటించారు.

దీక్ష విరమించేటప్పుడు జరిగిన వందలాది కార్మికులనుద్దేశించి శ్రీయుతులు గెద్దాడ సీతయ్య, కర్రి గంగిరెడ్డి, మల్లిడి సత్యనారాయణరెడ్డి, కరుదోటుల రామస్వామి, సత్తి కొండారెడ్డి, నల్లమిల్లి హనారెడ్డి, గంధ్రేటి వెంకట్రావు, ఎ. ఏడుకొండలగార్లు ఉపన్యసించారు. స్త్రీల దళానికి శ్రీమతి కె. పిరమ్మ, జి. పుల్లమ్మ, వి. హెచ్. పాపమ్మ నాయకత్వం వహించి పూరేగింపు నడిపారు.

అలూరు

చింతకుంట గ్రామస్థులు 30 మంది 15 మైళ్ళు ప్రయాణంచేసి, అలూరులో సత్యాగ్రహం చేశారు. బాకీబడ్డ మంది మంది 15 మంది దళం కూడా 22 మైళ్ళు ప్రయాణించి నే దిక్కడ సత్యాగ్రహంలో పాల్గొన్నది.

ఈ దళాలకు శ్రీ అయ్యలప్ప, శ్రీ అర్. రామకృష్ణారెడ్డి నాయకత్వం వహించారు.

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడిలో శ్రీమోరంపూడి కృష్ణమూర్తినాయకత్వాన శివపురం, గణిచర్ల గ్రామాలవారు 19 వ తేదీన సత్యాగ్రహం జరిపిన దృశ్యం.



గుంటూరు జనరల్ హాస్పిటల్ గేటువద్ద నిరాహారదీక్ష

గీత కార్మికులపై ఆక్టాయ్ పన్ను

రద్దు చేయాలని కార్మికుల డిమాండు

సూర్యాపేట, ఫిబ్రవరి 24

సూర్యాపేట మున్సిపాలిటీవారు గీత కార్మికుల కల్లుఅమ్మకాలమీద 6శాతంవారుఆక్టాయ్ పన్ను ఇవ్వాలని, గీత కార్మికులను ఉపనులో ప్రవేశింపనివ్వకుండా కల్లుకడవలను ఆపారు.

శ్రీ బి. ధర్మభిక్షం, శ్రీ చీకూరి పిచ్చయ్య, శ్రీ బొమ్మగాని వెంకటయ్యగారలు నాయకత్వాన 200 మంది గీతకార్మికులు 22 న మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివు అధికారిని కలుసుకొన్నారు. సంఘప్రతినిధులు తమ మెమోరాండంలో గీత కార్మికులకు ఈపన్నునుండి మినహాయింపులని కోరారు. అలాంటి నిర్ణయం జరిగేవరకు పన్నువసూలుచేయవద్దని, ధర నిర్ణయించే విధానమంగురించి చర్చించి నిర్ణయించాలనీ,దానికిఒక వారం రోజులు వ్యవధి యిచ్చుటకు అంగీకరించాలని ఆఫీసరును కోరారు. ఆయన అంగీకరించారు.

మార్చి 1 వ తేదీన మున్సిపల్ అధ్యక్షులు డాక్టర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, బి. ధర్మభిక్షం, బొమ్మగాని వెంకటయ్య, చీకూరి పిచ్చయ్యగారలు సమావేశం కానున్నారు. ఆ సమావేశంలో పై విషయాలు చర్చిస్తారు.

తాడేపల్లిగూడెంలో కవితాగోష్ఠి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 28

22 వ తేదీన ఆదుళ్ళ అగ్రహారంలో శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ సందర్భమున రసన్యాసిని సభ ఏర్పాటు చేయబడింది.

సభకు శ్రీ ఆర్. కె. మోసాటి అధ్యక్షత వహించారు. శ్రీరామ రాజభూషణ సాహిత్య పరిషత్తు కార్యదర్శి శ్రీ చక్కన గంగరాజు సభను ప్రారంభించారు.

శ్రీ రామరాజభూషణ పరిషత్ అధ్యక్షులు శ్రీ పండిత చిరంజీవి వెంకటసూర్యనారాయణ రాజు పసు చరిత్రను కావ్యగానం చేశారు.

భీమనపల్లి బి. డి. ఓ. పద్దకు వుపాధ్యాయుల రాయబారం

పి.హెచ్. గున్నేపల్లి, ఫిబ్రవరి 26

తూర్పుగోదావరిజిల్లా భీమనపల్లి సమితి బి. డి. వో. వద్దకు ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీయుతులు పడాలదుర్గారావు, చిక్కం నాగేశ్వరరావు, లోలభట్లు వెంకటరాజు, గన్నవరపు నరసింహమూర్తి, పి. వెంకటరావు ప్రభృతులు రాయబారం వెళ్ళారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని 1962-63 సంవత్సరాల తాలూకు వార్షిక యింక్రిమెంట్లు సత్వరమే మంజూరు చేయాలని, సర్వీసుగల్గిన ఉపాధ్యాయులకు ప్రొబేషన్ డిక్లేరు చేయాలనీ, జిల్లాపరిషత్తు నుండి రావలసిన సర్వీసు రిజిష్టర్లు వెంటనే తెప్పించి వారి వారి నూతన జీతాలు నిర్ణయించాలని, అర్హత గలవారిని పి.ఎస్. గుండాదారులుగా చేర్చాలని, ఆఫీసు కరస్పాండెన్సులో జరుగుతున్న విపరీత జాప్యాన్ని నివారించాలని లోగడ సమర్పించిన మెమోరాండములోని విషయాలను పరిష్కరించాలని కోరుతూ వారొక మెమోరాండం సమర్పించారు.

బి. డి. ఒ. సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ జి. ప్రకాశరావును, గుమాస్తాలను పిలిపించి అన్ని విషయాలు వారి ముఖస్తంగా చర్చించి ఒక్కొక్క విషయానికి సమాధానాలుగా డి.యి.ఒ.నుండి గ్రాంటు రాగానే బకాయి జీతాలు యిచ్చివేయగలమనీ, యింక్రిమెంట్లు మార్చి 15 నాటికి యివ్వగలమనీ తెలిపారు. మిగతావాటినికూడా పరిష్కరిస్తామన్నారు.

విశ్వ విద్యాలయాల్లో రెండు రకాల డిగ్రీలు

తిరుపతి, ఫిబ్రవరి 20

ఆంధ్ర ప్రదేశ్‌లోని మూడు విశ్వ విద్యాలయాలు ఏర్పాటుచేసిన సంఘం విశ్వ విద్యాలయాలలో రెండురకాల డిగ్రీ తరగతులు ఏర్పాటు చేయాలని, మొదటి రకం ఉత్తమ శ్రేణి విద్యార్థులకు, రెండవది ఇతర విద్యార్థులకు ఏర్పాటు కావాలని సిఫారసు చేసింది. మొదటి సంవత్సరం పరీక్ష మాత్రం రెండు రకాల వారికీ ఒక్కటే. కాని, ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ తరగతులు. మిగతా వారికి మరొక రకమైన తరగతులు ఏర్పాటుచేస్తారు. వివరాలను విశ్వ విద్యాలయాల అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. (వి. వి.)

ఉపాధ్యాయుల కరువు భత్యంపై టెలిగ్రాములు

పాయకరావుపేట, ఫిబ్రవరి 22

విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట బ్లాకు ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు బ్లాకులో గల యీ దిగువ పాఠశాలలనుండి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రులకు కరువుభత్యం పెంపుదలను గూర్చి టెలిగ్రాములు యిచ్చారు.

పాయకరావుపేట, మంగవరం, అరట్లకోట, సత్యవరం, పాత సత్యవరం, గోపాలపట్నం, ఉడ్డిమెట్ట, గుల్లిపాడు, రమణయ్యపేట, గొడిచెర్ల, జానకయ్యపేట, గొడిచెర్లకొత్తూరు, దొంకాడ, ఉర్దండపురం, దోవలపాడు అగ్రహారం, చీటికకొత్తూరు, శ్రీరామపురం, నర్సాపురం, పెంటకోట.

విద్యుచ్ఛక్తి కార్మికుల తీవ్ర అసంతృప్తి

మార్చి 1 నుండి నిరసన వారం

గుంటూరు, ఫిబ్రవరి 26

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికసంఘం రాయలసీమ ప్రాంతీయశాఖ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశం గారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

తిండిగింజల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దేశంలో గ్రామీణవర్గం యావత్తు జీతాలు పెంచాలని, కరువుభత్యం పెంచాలని గగ్గోలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్కార్మికులు కూడ పొరుగు రాష్ట్రాలైన మద్రాసు, మైసూరు రాష్ట్రాలలోని విద్యుత్కార్మికులతో సమానంగా జీతాలు పెంచాలని, జీవనవ్యయ సూచికతో కరువుభత్యం ముడిపెట్టి నిర్ణయించాలని సంవత్సరాల తరబడిగా మొరపెడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని సోదర ఎన్. జి. ఓ. వుద్యోగులకు (రాష్ట్ర విద్యుత్‌సంస్థలోని ఎన్. జి. ఓలతో పాటు) 1958 లో జీతాలు సవరణ చేశారు. 1961 లో కరువుభత్యం 90 పాళ్ళు జీతంలో విలీనంచేసి కొత్త అధిక వేతనాలిచ్చారు. కాని తమకూ చెమటోడ్చి పనిచేసే విద్యుత్కార్మికులకుగాని, సోదర పి. డబ్ల్యు. డి. హైవేస్, పేవరుమిల్లు కార్మికులకుగాని 1958 లో చేసిన ఒక్క సవరణతప్ప - జీతాల సవరణప్రసక్తే లేదు.

ప్రభుత్వం చూపుతున్న ఈ అన్యాయపు వైఖరికి నిరసనగా మార్చి 1 నుండి 7 వ తేదీ వరకు ఆంధ్రరాష్ట్రంలోని 11 జిల్లాల విద్యుత్ కార్మికులు, పి. డబ్ల్యు. డి. హైవేస్, పేవర్ మిల్లు కార్మికులు, టి. బి. బోర్డు విద్యుత్ కార్మికులు "నిరసనవారం" జరుప నిశ్చయించారు. ఇదే సందర్భమున ఆ కార్మికులందరు ఐక్య సంఘటనగా ఏర్పడి సమ్మెబ్యాలట్ తీసుకోవడానికి నిశ్చయించినారుకూడ.

కావున రాయలసీమ, ఆంధ్ర, టి. బి. బోర్డులోని విద్యుత్కార్మికులందరు, ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం (విజయవాడ) యిచ్చే ఈ పిలుపునందుకొని 'నిరసనవారం' జయప్రదం గావించాలని, మన కనీస కోర్కెలైన, జీతాలపెరుగుదల, కరువుభత్యం పెరుగుదల, కార్మికులను భాయంచేయడం, గ్రాట్యుటీ స్కీములపనులుపెట్టడం, సంఘాన్నిగుర్తించడం, రిప్రెంచ్ కాబడిన కార్మికులకు తిరిగి వుద్యోగాలు యివ్వడం మొదలగు అంశాలపై యూనియన్ యిచ్చే కార్యక్రమాలన్నింటిలోను పాల్గొని సహకరించాలని కోరుతున్నాము.

ప్రజలందరు మా యీ న్యాయమైన కనీస కోర్కెల సాధనలో మాకు మద్దతునిచ్చి తోడ్పడాలని ప్రార్థించుచున్నాము.

విద్యా, శాస్త్రవిజ్ఞాన శాఖల రద్దు

కేంద్ర విద్యామంత్రి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మంత్రివర్గ కార్యక్రమాన్ని పునరుద్దరించేందుకు వీలుగా విద్యా మంత్రిత్వశాఖలో ప్రస్తుతమున్న విద్యాశాఖను, శాస్త్ర విజ్ఞానశాఖను రద్దు చేస్తారని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా మూలంగా తెలుస్తోంది.

విద్యామంత్రిత్వ శాఖలో తలబరువుగాఉన్న సలహా సంఘాలను గత నెలలో రద్దు పరచిన శ్రీ చాగ్లా ప్రస్తుతం విద్యామంత్రిత్వ శాఖ కార్యక్రమాన్ని ఒకేమోస్తరుగా చేసే లక్ష్యాన్ని చేపట్టారు.

హనుమాన్ జంక్షన్‌లో సబ్ పోస్టాఫీసు

హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 26

నేడిక్కడ మాతనంగా తంతి-తపాలాశాఖ వారు సబ్ పోస్టాఫీసు ప్రారంభించారు. దీనికి డాక్టరు నండూరి ఫెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభకు ధర్మదేవత రేవల్లి పాస్తవ్యులు శ్రీ వెంకటసుబ్బయ్య అధ్యక్షతవహించారు. హనుమాన్ జంక్షన్ అభివృద్ధి సంఘం తరపున శ్రీ అలపాటి సత్యనారాయణ సభికులకు స్వాగతం చెప్పారు.

నూతనపోస్టల్ ఇన్‌స్పెక్టరు ఇ. ఎల్. ఎన్. శాస్త్రి మాట్లాడుతూ, త్వరలోనే ఇక్కడ టెలిగ్రాం, ఫోన్‌గ్రాంలను ఏర్పాటు చేయగలమని, దీనికి ప్రజల సహకారం అవసరమని చెప్పారు.

శ్రీ టి. కె. విశ్వనాథం మాట్లాడుతూ, అభివృద్ధి సంఘం కృషిని శ్లాఘించాడు.

ఈ సభలో పెక్కుమంది అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

శ్రీ ఆశీర్వాదం అకాలమరణం

నెల్లూరు, ఫిబ్రవరి 25

నుమారు 16 సంవత్సరాలుగా పార్టీ అభిమానిగా, వ్యవసాయ కార్మిక కార్యకర్తగా ప్రజాసేవ చేస్తున్న శ్రీ సున్న ఆశీర్వాదం 17 వ తేదీన అకాలమరణంపొందాడు. వారిది నెల్లూరు. వారి అకాలమృతికి గ్రామ కమ్యూనిస్టు పార్టీ సంతాపం తెలుపుతుంది.

మలేషియా సమస్యపై తిరిగి విదేశాంగ మంత్రుల చర్చ

ఇండొనీషియా, ఫిలిప్పీన్స్ సూచన

దెన్‌పసార్, ఫిబ్రవరి 26

వచ్చే మంగళవారంనాడు ఇండొనీషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం థాయ్‌లాండ్ రాజధాని బాంకాక్‌లో మరొకసారి జరగాలని ఇండొనీషియా, ఫిలిప్పీన్స్ ప్రతిపాదనలు నేడు సూచించాయి.

రామూ, ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టరు సుబాంద్రియో కలిసి మలేషియా విదేశాంగమంత్రికి ఈ ప్రతిపాదనను పంపామని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి సెల్వాడార్‌లోపెజ్ నేడు తెలిపారు.

ఇండొనీషియా అధ్యక్షుడు సుకార్నో, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మకాపాగల్, ఇండొనీషియాలోని ఐరిస్వేంలో ప్రస్తుతం మలేషియా సమస్యపై సంప్రతింపులు సాగిస్తున్నారు. ఉభయదేశాల విదేశాంగ మంత్రులుకూడా ప్రస్తుతం ఇక్కడే ఉన్నారు.

మరొకసారి విదేశాంగమంత్రుల సమావేశం జరిగితే బాగానే ఉంటుందని మలేషియా ఉపప్రధాని అబ్దుల్‌రజాక్ అన్నట్లు బాంకాక్ వార్త.

హిందీయోగ్యతా పత్ర బహూకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 26

హైదరాబాద్‌లోని దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) కార్యాలయ భవనములో ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ అధ్యక్షులు డాక్టరు వంశీధర్ విద్యాలంకార్ వారి అధ్యక్షతన పత్ర బహూకరణ సభ జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ యల్. బుల్లెయ్యగారు ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రదానము చేశారు.

హైదరాబాదు హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహమూర్తిగారు స్వాగతం చెప్పారు. నగరంలో మండిన వక్షమున జరుగుచున్న ఉచిత హిందీ తరగతులను గురించి వివరించారు.

వ్యవసాయ కార్మికసంఘానికి 'విరాళం'

కావలి, ఫిబ్రవరి 28

కావలితాలూకా, చినక్రొత్తపాలు. బోడగుడిపాడు గ్రామ సకలార్థ సహకార పరపతిసంఘ అధ్యక్షులు శ్రీ దొంగెర్ల చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘమునకు విరాళంగా ధాన్యరూపములో ఒక యిర్పధాన్యము (8 ముంతలు) యిచ్చారు.

పెనుకొండలో 'సత్యాగ్రహుల దురుసుతనం' వార్త అబద్ధం

పెనుకొండ, ఫిబ్రవరి 26

ఈనెల 19 వ తేదీ 'ఆంధ్రప్రభ' దిన పత్రిక పెనుకొండలో పికెటింగ్ దారులు పోలీసు కానలను త్రోసుకొని పొయినట్లుగా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రస్తావించినట్లు ప్రచురించబడింది. ఇది సత్యదూరం. పెనుకొండ కేంద్రంలో యీ నెల 13 వ తేదీ నుండి సత్యాగ్రహం మొదలయింది. 13, 14 తేదీలలో జరిగిన సత్యాగ్రహంలో శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి నాయకత్వాన జరిగింది. తాలూకా ఆఫీసు గేటువద్దనే పోలీసులు ఆపివేశారు. శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు సత్యాగ్రహ విషయాన్ని వివరించి లోపల పికెటింగ్ చేయ అనుమతించాల్సిన పోలీసు అధికారులను కోరగా వారు అందుల కొప్పుకొని 5 నిమిషాలపాటు పికెటింగ్ చేయనిచ్చి అరెస్టుచేసి సాయం 5 గంటలకు వదిలివేశారు. రెండవ రోజునుండి, ఆఫీసులోనికి ప్రవేశమివ్వ నిరాకరించారు. సత్యాగ్రహులు ఆఫీసు ఆవరణలోనే నిలచి వినాదాలు చేస్తూండగా అరెస్టుచేయడం జరుగుతున్నది. ఇలా సత్యాగ్రహులు అటు పోలీసు అధికారులు రెచ్చిపోకుండా శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నప్పటికి. ఈలాటి అసత్యవార్తలను ప్రభుత్వం ప్రచారం చేయడం శోచ్యంకాదు. (వి. వి.)

భువనగిరి

ఈ నెల 14 వ తేదీన భువనగిరి గంజ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రాజశేఖరరెడ్డి ఉపన్యసించారు. సత్యాగ్రహోద్యమం ఏవిధంగా విస్తరిస్తున్నదో వివరిస్తూ అదనపు పన్నుదట్టం రద్దు, బందరు భూమిని సంపాదం జరిగేవరకూ అది కొనసాగవలసిందేనని అన్నారు.

సభలు- సమావేశాలు

కృష్ణా జిల్లా గన్నవరం బ్లాకు ప్రాథమికోపాధ్యాయుల ప్రథమ మహాసభ ఫిబ్రవరి 29, మార్చి 1 తేదీలలో గన్నవరం గ్రామములో జరుగుతుంది.

విద్యావిషయకమైన గోష్ఠి, వైజ్ఞానిక ప్రదర్శనపు పోటీలు, పాఠశాల పిల్లల దస్తూరి పోటీలను ఈమహాసభ సందర్భముతో ఏర్పాటు చేస్తున్నారు.

లేఖలు

మంగళగిరి రైల్వేస్టేషనుకు ఓవర్‌బ్రిడ్జి అవశ్యకత

అయ్యా,

గుంటూరుజిల్లా మంగళగిరి రైల్వేస్టేషనుకు ఓవర్‌బ్రిడ్జి లేనందువల్ల రైలు ప్రయాణీకులు నిత్యము అనేక యిబ్బందులకు ప్రమాదకర పరిస్థితులకు గురౌతున్నారు.

విజయవాడ గుంటూరు మధ్య బ్రాడ్గేజిలైను నిర్మించి రెండు సంవత్సరాలైంది. ఈ లైను మీద సంవత్సరమున్నర నుంచి గూడ్సుబండ్లు నడుపుతున్నారు.

మంగళగిరి రైల్వే స్టేషను బ్రాడ్గేజిలైను వేసినతర్వాత మీటర్‌గేజి, బ్రాడ్గేజి లైనుమధ్య వుండిపోయింది. అందువల్ల రైలు ప్రయాణం చేసి మంగళగిరి వచ్చే ప్రయాణీకులు యిచ్చట నుంచి యితరచోట్లకు వెళ్ళే రైలు ప్రయాణీకులు విధిగా బ్రాడ్‌గేజి లైను దాటి స్టేషన్‌లోపలికి వెళ్ళాలి. ఒకొక సమయంలో మీటర్ గేజి ప్యాసింజరు బండి స్టేషనులోకివచ్చే సమయంలో బ్రాడ్గేజి లైనుమీద పట్లాంగు పొడవున గూడ్సుబండినిలబడివుంటుంది. రైలుప్రయాణం చేసే వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇందువల్ల అనేక యిబ్బందులకు గురౌతున్నారు.

దేశరక్షణ చట్టంకింద శ్రీరామకోటయ్య ప్రభృతుల అరెస్టు : సత్యాగ్రహ సందర్భంలో

నెల్లూరు, ఫిబ్రవరి 27

కమ్యూనిస్టు నాయకులు శ్రీరామకోటయ్య, శ్రీ అనంతరామయ్యగార్లను నేడు దేశ రక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు. శ్రీ కె. వి. రావు, తుమ్మలయ్య, శ్రీ రమణయ్య, శ్రీ బి.రామనాథం, శ్రీ డి. ఈశ్వరయ్య, శ్రీ డి. శ్రీరాములు, శ్రీ డి. వెంకయ్యగార్లను కూడా అరెస్టు చేశారు. నాయకులను అరెస్టు చేసి తీసుకొని పోతున్న లారీని ఆపుచేశారనే కారణంతో పోలీసుల ప్రజలపై విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు. అయినప్పటికీ సత్యాగ్రహం యథావిధిగా సాగుతోంది.

నెల్లూరులో 70 మంది మహిళల సత్యాగ్రహం

నెల్లూరులో ఫిబ్రవరి 27 వ తేదీన 70 మంది మహిళలు నాలుగదళాలుగా బయలుదేరి ఒకే పర్యాయం కలెక్టరు ఆఫీసు కు నాళ్లువైపులనుండి సత్యాగ్రహం చేశారు. శ్రీమతి వేములపాటి కామేశ్వరమ్మ, శ్రీమతి గోపుల శకుంతల ఒక దళానికి నాయకత్వం వహించారు. శ్రీమతి పరచూరి నూర్యాంబ, శ్రీమతి పి. సుబ్బరత్నమ్మ, శ్రీమతి మీనమ్మ గార్లు రెండవ దళానికి నాయకత్వం వహించారు. శ్రీమతి దామిశెట్టి సుబ్బమ్మ మూడవ దళానికి శ్రీమతి శీతాంశ బయమ్మ, శ్రీమతి వి. బాల నాల్గవదళానికి నాయకత్వం వహించారు.

సత్యాగ్రహం శాంతియుతంగా జరిగింది.

విజయవాడలో మరోనలుగురి అరెస్ట్

విజయవాడ, ఫిబ్రవరి 27

విజయవాడలో 25 వ తేదీన జరిగిన సత్యాగ్రహం సందర్భంలో లోగడ అరెస్టుచేసిన పదిహేను మందిగాక గత రాత్రి మరో నలుగురిని అరెస్టు చేశారు.

లోగడ అరెస్టుచేసిన పదిహేను మందిని మాజీపీడు సబ్‌జైలుకు పంపినట్లు తెలుస్తోంది.

రివిన్యూమంత్రి ప్రకటనపై శ్రీ కొరటాల హర్షం

రేపల్లె, ఫిబ్రవరి 27

తెలంగాణా గ్రామాలలోని గైరాన్ బంజరు భూములలో 10 శాతాన్ని పశువుల మేతకు కేటాయిస్తూ లోగడ చేసిన ఉత్తరవును రద్దు చేసినట్లు మంత్రి రామచంద్రారెడ్డి శాసనసభలో చేసిన ప్రకటనకు హర్షం వెలిబుచ్చుతూ శాసనసభ్యులు శ్రీ కొరటాల సత్యనారాయణ [illegible] అయన ప్రకటనలో బులా ఫుంది :

"ప్రస్తుతం సాగుతున్న సత్యాగ్రహ ఉద్యమానికిది ఒక పాక్షిక విజయం. ఇప్పటికయినా గైరాన్ భూముల పంపిణీకి యీ మినహాయింపును రద్దు చేయటం హర్షదాయకం. రైతులు, వ్యవసాయకార్మికుల మిగతా కోర్కెలను ప్రభుత్వంఅంగీకరిస్తుందనిఆశిస్తున్నాను."

రు. 50 వేల కారు 3 వేల కమ్మిన కేరళ ప్రభుత్వం

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

రాజభవన్‌కు చెందిన ఒక కారును ప్రభుత్వం 3 వేలకు అమ్మగా ఆ కారును కొన్న సంస్థ తిరిగి దానిని మద్రాసులో 50 వేలకు అమ్ముకున్న ఉదంతం ఒకటి కేరళ శాసనసభలో నేడు బయట పడింది.

మంత్రులు రాష్ట్రగవర్నరుతదితర ప్రభుత్వ నిర్బంధ బర్చుల నిమిత్తం 6.2లక్షలరూపాయలకు ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక సప్లిమెంటరీ పద్దులపై జరిగిన చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీయస్. గోపాల్‌కురూప్ పాల్గొంటూ ఈ విషయాన్ని బయట పెట్టారు.

7 వేల రూపాయలపెట్టి బాగుచేయించిన తర్వాత ప్రభుత్వం ఆ కారును అల్వేలో ఒక సంస్థకు అమ్మిందని అన్నారు. ఈ విధంగా పనికిరాని కార్లనే ప్రభుత్వం అమ్మివేస్తూ తిరిగి కార్లు కొనడానికి డబ్బు కేటాయించమంటే అర్థం ఏమిటని అన్నారు.

ముఖ్యమంత్రి శంకర్ దానికి సమాధానం చెబుతూ అమ్మిన "బ్యూక్" కారు చాలా విలాసవంతమయినదనీ ఆ కారుకి గాలన పెట్రోలు 8 మైళ్ళకంటే ఎక్కువ రాదనీ అన్నారు. అందువల్ల అటువంటి కారును అమ్ముకోవడం ఉచితమనీ చెప్పారు. పాత కార్లను అమ్మేముందు బాగు చేయించటం మామూలేనని అన్నారు.

తమ అరోపణకు శ్రీ కురూప్ బాధ్యత వహిస్తే ఈ ఉదంతంపై విచారణ జరిపిస్తామన్నారు. అందుకు బాధ్యులయిన వారిపై చర్యలు తీసుకుంటామనీ అన్నారు.

ఆరోపణ విషయంలో పూర్తి బాధ్యత తాను వహించగలనని కురూప్ అన్నారు.

శ్రీమతి సిరిమావోకు బర్తా ప్రధాని సందేశం

భారత-చైనా వివాద పరిష్కారానికి కృషిచేయవలసిందిగా

కొలంబో, ఫిబ్రవరి 27

చైనా ప్రధానితో సంప్రతింపులు జరిపే సందర్భంలో భారత - చైనా వివాద పరిష్కారం విషయంలో పూర్తి కృషి చేయవలసిందనీ, చైనా ప్రధానిని యింకను ఒప్పించవలసిందనీ సింహళ ప్రధానికి విజ్ఞప్తిచేస్తూ, బర్మాప్రధాని జనరల్ నెవిన్ ఒక సందేశం పంపినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఆంధ్రలో నిర్బంధ బియ్యం సేకరణ

ప్రమాణం తగ్గిస్తూ నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్‌లోని బియ్యం మిల్లర్లవద్ద నుండి, గోడౌన్ వ్యాపార సంస్థలనుండి బియ్యం నిర్బంధసేకరణ ప్రమాణాన్ని సంతైలనుండి ఇరవై అయిదు శాతం వరకు తగ్గించారు.

గత వారంలో ఢిల్లీలో జరిగిన ఆహార మంత్రుల మహాసభలో ఈ నిర్ణయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ఆహారశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పాత్రికేయులకు తెలియజేశారు.

దక్షిణ ఆర్కాట్ మండలంలోని రాష్ట్రాలకు ఆంధ్రదేశంనుండి బియ్యంరవాణాపై ప్రస్తుతం ఉన్న నిర్బంధాలను తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని కూడా ప్రతినిధి తెలియజేశారు.

గుంటూరులో పొగాకు కంపెనీ ఉద్యోగుల నిరాహార దీక్ష

గుంటూరు, ఫిబ్రవరి 26

గుంటూరు బీడీకో ఉద్యోగులు యూనియన్ కార్యదర్శి సి. హెచ్. రామమణిగారి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

"గోగినేని అండ్ మిట్టపల్లి (జి. టి. యల్.) పొగాకు కంపెనీ ఉద్యోగులు విన్నటినుండి నిరాహారదీక్ష చేస్తున్నారు. 13 నుంచిలనుండివని చేయ చున్న ఉద్యోగులను పనిలోనికితీసు కొనకుండా, కొత్తఉద్యోగుల్ని తీసుకొన్నారు. ఉద్యోగాలకొరకు పాతవుద్యోగులు బీడీకో యంప్లాయీస్ అసోసియేషన్‌ద్వారా చేసిన ప్రయత్నాలన్నీ విఫల మయినందున, ముగ్గురు ఉద్యోగులు నిరాహారదీక్ష చేయవలసిన పరిస్థితి కలిగింది. ఇందువల్ల మేము చాలా ఆందోళన చెందుతున్నాము. వేరే మార్గంలేక - గోగినేని అండ్ మిట్టపల్లి కంపెనీవద్ద శ్రీ కోయగుడ్డ దేవసహాయం, శ్రీ జయలక్ష్మీ బీడీకో కంపెనీవద్ద శ్రీ కోయగుడ్డ రామకోటి, మెప్పర్స్ శ్రీ కాళేశ్వర బీడీకో కంపెనీవద్ద శ్రీ దొమ్మినేని వెంకటేశ్వరరావుగార్లు పైవుద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకొరకు నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఈ న్యాయమైన కోర్కెల సాధనకు, పురప్రముఖులు సహకరించి వారికి ఉద్యోగవసతి కల్పించాలని కోరుచున్నాను.

సత్యాగ్రహంలో గ్రామాలకు గ్రామాలే కదలివస్తూన్న నూతన ఉజ్వలఘట్టం : 134 కేంద్రాల్లో, 5766 మంది సత్యాగ్రహం; 651 మంది అరెస్టు

హైదరాబాదు, ఫిబ్రవరి 26

నేటి సత్యాగ్రహంలో ఆంధ్రరాష్ట్రం మొత్తంమీద 134 కేంద్రాలలో మొత్తం 5766 మంది సత్యాగ్రహం జరిపారు. వీరిలో 651 మందిని పోలీసులు అరెస్టుచేశారు. గన్నవరం తదితరచోట్ల సత్యాగ్రహంలో పాల్గొనడానికి గ్రామాలకు గ్రామాలే కదలివస్తున్నాయి. కొత్తగూడెంలో సత్యాగ్రహులు 70 మైళ్ళ దూరం మూడురోజులు కాలినడకన ప్రయాణించి సత్యాగ్రహంలో పాల్గొన్నారు కళ్యాణదుర్గంలో పిడుంబానికి ఒకడు చొప్పున 70 తుటుంబాలు పాల్గొన్నాయి. తాడేపల్లి లాంటి మరికొన్ని కేంద్రాలలో సామూహిక సత్యాగ్రహానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

జిల్లా	కేంద్రాలు	సత్యాగ్రహులు	అరెస్టు
శ్రీకాకుళం	11	510	
విశాఖపట్నం	6	136	
తూర్పు గోదావరి	9	234	
పశ్చిమ గోదావరి	8	338	
కృష్ణా	8	436	170
గుంటూరు	13	440	
నెల్లూరు	5	130	
అనంతపురం	9	678	402
చిత్తూరు	6	122	
కడప	8	280	
నల్లగొండ	7	528	
వరంగల్	6	316	
ఖమ్మం	5	298	
మెదక్	6	391	35
కరీంనగర్	6	372	
ఆదిలాబాద్	2	57	
మహబూబ్‌నగర్	4	28	
నిజామాబాద్	3	67	
కర్నూలు	11	294	44
హైదరాబాద్	1	8	

గన్నవరం తాలూకాలో సామూహిక సత్యాగ్రహం

గన్నవరం, ఫిబ్రవరి 26

నేడిక్కడ జరిగిన సత్యాగ్రహంలో 217 మంది స్త్రీలు, 890 మంది పురుషులు మొత్తం 607 మంది 12 దళాలుగా పాల్గొన్నారు. కాంగ్రెసువారి 90 ఎకరాల పొలంగల పెద్దరైతు అయిన శ్రీ అళ్ళ వెంకటరామారావుగారు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వీరి నందరినీ పోలీసులు అరెస్టుచేసి సాయంత్రానికి విడుదల చేశారు.

బుద్ధవరం, దావాజీగూడెం, అల్లాపురం, అర్జంపూడి గ్రామాలనుండి మొత్తం నాల్గు గ్రామాల ప్రజలు ఆదాలగోపాలం కదిలివచ్చిన దృశ్యాలు ప్రజలందరినీ ఉత్తేజ పరిచాయి. రైతులు, కూలీలు, పురుషులు, స్త్రీలు, వృద్ధులు, యువకులు, పసిబిడ్డలతో సహా కుటుంబాలకు కుటుంబాలే తరలివచ్చాయి. పేదరైతులు, పెద్దరైతులు, కాంగ్రెసు - కమ్యూనిస్టు వివక్షణలేకుండా - వచ్చారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు శిబిరాలతో, మృతవీరులు, ప్రాపారావుచినవెంకట్రాయుడు, పాపు త్రిసుబ్బారావుల ఫొటోలతో, ప్రభలతో, బ్యాండు తప్పెట్లు చెక్కభజన బట్టు- మహోత్సహంతో కన్నులపండువుగా ఉత్తేజింపుతో దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో, 5వేల జనాభావున్న యీగ్రామాల నుండి రెండువేలమందివరకూ క్రమశిక్షణతో ఉత్తేజింపులో పాల్గొన్నారు. మహోత్సాహంతో జరిగిన ఈ ఉత్తేజింపుదృశ్యాన్ని తిలకించడానికి గన్నవరం పట్టణ ప్రజలంతా వీధులలోకి రావడమేకాకుండా, బయట గ్రామాలనుంచి తండోపతండాలుగా తాలూకా ఆఫీసు ఆవరణలోకివచ్చి సత్యాగ్రహుల నినాదాలకు అందుకుంటూ సత్యాగ్రహ దళాలు అరెస్టు అయ్యేవరకూఉండి మహోత్సాహంతో తిలకించారు.

ఈరోజు సత్యాగ్రహ దళానికి బ్లాకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ గొంది వెంకటేశ్వరరావు నాయకత్వం వహించారు. ఉపనాయకులుగా బుద్ధవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ ముక్కామల జగదీశ్వరరావు, అల్లాపురం పంచాయతీ అధ్యక్షులు శ్రీ నాగనబోయిన సీతారామయ్య, దావాజీగూడెం కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కరీంఖాన్, బుద్ధవరం రైతు నాయకులు శ్రీ ముక్కామల కృష్ణయ్య, బుద్ధవరం పంచాయతీ సభ్యులు శ్రీ గంధికోట గోవిందు, పులవర్తి మునియ్య, గొందిదావాజీ గోపాలరావు అల్లాపురం గొడసంహవ్యక్షులు శ్రీ ఆనగాని కామేశ్వరరావు, అర్జంపూడిపంచాయతీఉపాధ్యక్షులు శ్రీపావులూరి మోషే, వృద్ధ రైతులు శ్రీ కరగాని లక్ష్మయ్య, పనమాల నాగయ్య, నందూరి నరసింహయ్య, అల్లాపురం గ్రామ కాంగ్రెసు నాయకులు శ్రీ మన్నే నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈ నాలుగు గ్రామాలతోనూరైతు కూలీ ప్రజానీకమంతా తమ పనులను కట్టిపెట్టి యీ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అనేకమంది కాంగ్రెస్ రైతులు ప్రదర్శనలో పాల్గొన్నారు. 2 వేల మందితో జరిగిన ఈ ఉత్తేజింపు వట్టణ ప్రజానీకపుల గుండా తిరిగి తాలూకాఫీసువద్ద నున్న బస్ స్టాండ్‌లో సత్యాగ్రహులకు వీడ్కోలు యిచ్చే నిమిత్తం ఏర్పాటుచేయబడిన వేదికవద్దకు చేరగానే అక్కడసత్యాగ్రహులకు వీడ్కోలు ఇవ్వడానికి గుమిగూడిన వేలకొలది ప్రజానీకం సత్యాగ్రహదళం వర్షిల్లాలనిరిక్కులు పిక్కటిల్లేట్టు నినదించారు.

బస్‌స్టాండ్‌లో జరిగిన వీడ్కోలు సభకు నిమోజకవర్గ కార్యావరణ సమితి కన్వీనరు శ్రీ మానికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. సత్యాగ్రహుల సభనుద్దేశించి శ్రీ మానికొండ సుబ్బారావు, శ్రీ అట్టూరి శ్రీమన్నారాయణ, శ్రీ కాట్రగడ్డ పెద వెంకట్రాయుడుగార్లు మాట్లాడిన విమ్మట సత్యాగ్రహుల తరఫున శ్రీ గొంది వెంకటేశ్వరరావు మాట్లాడారు. మిగతా దళ నాయకులు ప్రజలకు వరిచయం చేయడం జరిగిన సందర్భములో దళ నాయకులను, ఉపనాయకులను ప్రజలు పూలమాలలతో ముంచెత్తారు.

గుమిగూడిన వేలకొలది ప్రజానీకంతో సత్యాగ్రహ దళం తాలూకా ఆఫీసులో నినాదాలిస్తూ తాలూకాఫీసులోనికి ప్రవేశించగా, పోలీసులు దళాన్ని అరెస్టు చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన సత్యాగ్రహంలో కేసరపల్లె గ్రామానికి చెందిన 75 మంది పాల్గొన్నారు.

ఉయ్యలమడుగు తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ నూకల కొండయ్య నాయకత్వాన 11 గురు, శ్రీ ఎస్. నరసింహారెడ్డి నాయకత్వాన 11 గురులో మహిళాసహా ఉయ్యలమడుగు తహసీలుదారు కార్యాలయం ముందు నేడు సత్యాగ్రహం చేశారు. వీరి నందరిని అరెస్టు చేసినతరువాత తాలూకాకార్యాలయ నాయకులు శ్రీ ఎస్. పి. సుబ్బారెడ్డి నాయకత్వాన 11 మందితో మూడవదళం. శ్రీ జానా మద్దిరెడ్డి నాయకత్వాన మరో 11 గురు రిజిస్ట్రారు ఆఫీసుల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహం లందరిని అరెస్టు చేశారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి వీరికి వీడ్కోలు ఇచ్చారు.

భద్రాచలం

శ్రీవల్లగూర వెంకటేశ్వర్లు నాయకత్వాన 33 గురు నేడు భద్రాచలం తహసీలు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. వీరిలో 60 సంవత్సరాల వృద్ధులుకూడ ఉన్నారు.

కొత్తగూడెం

శ్రీ మందలి వీరబ్రహ్మాచారి నాయకత్వాన 24 గురు నేడు కొత్తగూడెం రిజిస్ట్రేషన్ కార్యాలయముముందు సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహులందరినీ అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహులంతా 70 మైళ్ళ మూడు రోజులపాటు నడచి కొత్తగూడెం చేరుకొని సత్యాగ్రహం చేశారు.

సర్దపూర్

ఆదంబర్లకు కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ నెక్కంటి నరసింహారావు నాయకత్వాన 15 గురు సర్దపూర్ తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. అంతకుముందు 531 పైకిళ్ళతో ఆచంట, నేమవరం, గుమ్మలూరు, పెనుమదల, పాలకొల్లు గ్రామాలలో ఊరేగింపు జరిగింది.

పాలకొండ

శ్రీ యాగంటివరనయ్య నాయకత్వాన 47 గురు 25 వ తేదీన పాలకొండ తహసీలు కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు.

కళ్యాణదుర్గం

పాలవయ్యగ్రామంలోప్రతిఒక్క కుటుంబం నుండి ఒకరు చొప్పున 70 మంది నేడు కళ్యాణదుర్గం తహసీల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహం లందరినీ అరెస్టు చేశారు.

తాడేపల్లి

రాయచూరు గ్రామానికి చెందిన రైతులు 29 మంది 2 దళాలుగా శ్రీయుతులు రామిరెడ్డి వీరారెడ్డి, యం. గంగిరెడ్డి, పోదవరపు అప్పారావు, పుత్రాల గరటయ్య, పీలుతాన రాపురావు నాయకత్వాన సత్యాగ్రహం జరిపారు.

మార్చి మొదటివారంలో గ్రామం యావత్తూ సామూహిక సత్యాగ్రహం చేయడానికి యేర్పాట్లు చురుకుగా చేస్తున్నారు.

తెనాలి

శ్రీ గొరికపూడి జోసెఫ్ నాయకత్వాన తెనాలితోసహా 13గ్రామాలనుండి136మందినేడు తెనాలిలో సత్యాగ్రహంచేశారు. వీరిలోరైతులు, వ్యవసాయ కూలీలు, కాంగ్రెస్‌వాదులు, రిక్షా డ్రైవర్లు,హోటల్ వర్కర్, ముతకార్మికులు, యువజనులు, కాంగ్రెస్, కమ్యూనిస్టు యువజన సంఘాల సభ్యులతో పాల్గొన్నారు. ప్రథమ సత్యాగ్రహిగా శ్రీమతి ముత్తనేని కోటమ్మ పాల్గొన్నారు.

దీనికి ముందు 3 వందలమందితో ప్రభలబండి, మైకు ఎర్రజెండాలతో ఊరేగింపు జరిగింది. పట్టణంలోని ప్రధాన వీధులగుండా ఊరేగింపువచ్చినప్పుడు పౌరులు సత్యాగ్రహదళాన్ని పూలహారాలతో ముంచెత్తి వీడ్కోలు చెప్పారు.

తహసీలుదారు ఆఫీసు పైళ్ళన్నింటినీ ఆర్. డి. ఓ. ఆఫీసుకు తరలించుకొని పని చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆళ్ళగడ్డ

అబులంపల్లి గ్రామానికి చెందిన 72 మంది రైతు, కార్మిక వలంటీర్లు నిన్న యిక్కడ తహసీల్ కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు.

వీరికి శ్రీయుతులు ఏ. సి. పుల్లారెడ్డి, ఏ. పుల్లారెడ్డి, పి. రామసుబ్బారెడ్డి, యం. వెంకటేశంగారలు నాయకత్వం వహించారు.

ఆళ్లగడ్డ గ్రామ కమ్యూనిస్టు బాలవాడు సత్యాగ్రహులకు వీడ్కోలు చెప్పారు. 5 వందల మంది ప్రజలు, బండ్లు కట్టుకొని వచ్చి సత్యాగ్రహుల ఊరే గింపులో పాల్గొన్నారు.

సంగారెడ్డి

శ్రీ కె. నారాయణరెడ్డిగారి నాయకత్వాన ఈనేడు 35 మంది సంగారెడ్డి జిల్లా కలెక్టరు కార్యాలయముందు సత్యాగ్రహం చేశారు.

దేవరకొండ

పోతువల్లి, ఉండవల్లి,కాపారంనుండి వచ్చిన 73 మంది సత్యాగ్రహులు శ్రీ ముత్తులింగాచారిగారి నాయకత్వాన సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహంవల్ల తన పానుభూతిని ప్రదర్శించుచున్న శ్రీ బలరాంగారిని నిన్న పోలీసులు బజార్లో పట్టుకొట్టారు.

రామన్నపేట

శ్రీ హుస్సేన్‌గౌడ్ నాయకత్వాన తుమ్మలగూడెం, తువ్వల్లి, పిఠాపురంనుండి వచ్చిన 52మంది రామన్నపేట తహసీల్ కార్యాలయం ముందు పికెటింగ్ చేశారు.

నిన్న యిక్కడ వి. వెంకటరమణగారి నాయకత్వాన 12 మంది సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహులు సమర్పించదలచుకున్న నివేదికను తీసుకోవడానికి విరాకరించారు. ఇక్కడ అధికారులు సత్యాగ్రహాన్ని దెప్పగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. నిన్న యిక్కడ లాఠీచార్జికూడా జరిగింది. (వి. వి.)

రాజోలు

విశ్వేశ్వరాయపురం పంచాయతీ అధ్యక్షులు శ్రీ పిల్లి వీరాస్వామి నాయకత్వాన 13 మంది దళం, శ్రీమతి వి. కమల నాయకత్వాన 15 మంది మహిళలు నేడిక్కడ సత్యాగ్రహం చేశారు.

ఈ నెల 24, 25 తేదీలలో పొన్నమండ గ్రామానికి చెందిన శ్రీలు సుమారు 50 మంది కూడా ఉన్నారు.

ఈ అరెస్టులు జరిగిన తరువాత కొంత సేపటికి శ్రీయుతులు నాగిరెడ్డి, బి. గోపాలకృష్ణ, వి. వెంకటరామయ్య, వంకాణి నారాయణస్వామి, కొమ్మూరి ప్రభాకర్లను నబ్‌మేజస్ట్రేటు ఎదుట హాజరుపరచి పదిరోజులు రిమాండు చేశారు.

శిక్షలు కట్టవద్దని తాము ప్రజలను పురికొల్పుతున్నట్లు పోలీసులు చేసిన ఆరోపణ నిజంకాదంటూ వీరు కోర్టులో వాఙ్మూలమిచ్చారు. అదనపు శిక్షలను విధించడాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామనీ, తమ ఆందోళన ఈ అదనపుశిక్ష చట్టం రద్దుకొరకే అనీ వారు తమ వాఙ్మూలంలో తెలిపారు.

నాగిరెడ్డి నాయకత్వాన సత్యాగ్రహం చేసిన వారు అరెస్టయిన తరువాత కూడా చాలసేపటి వరకు గ్రామాలనుండి సత్యాగ్రహ దళాలు వచ్చి చేరుతూనే ఉన్నాయి.

ప్రభుత్వరంగంలో విదేశీ ప్రయివేటు పెట్టుబళ్లు

ప్రమాదకరమని శ్రీ భూపేష్‌గుప్తా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

మన ప్రభుత్వరంగంలో విదేశీ ప్రయివేటు పెట్టుబడులను అనుమతించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందనే విషయం నిజంకాదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తాకు సమాధానమిచ్చారు.

ఈవిషయంపై కొన్నిపత్రికలలో వెలువడిన వార్తలను ప్రస్తావించి, బుదినిజమైతే "చాలా ప్రమాదకరమైన వైఖరుల" అని శ్రీ గుప్తా హెచ్చరించారు. ద్వితీయ, తృతీయ ప్రణాళికల కాలంలో అనుసరించిన విధానాలకిది పూర్తి విరుద్ధమని గూడా ఆయన అన్నారు.

పత్రికలలో వెలువడే ప్రతివార్తనుమాని సత్యాలు ఉద్రికతలు తగదని మంత్రి సమాధానమిచ్చారు. ఆయా ప్రాజెక్టుల పరిస్థితినిబట్టి నిర్ణయాలు చేయటం జరుగుతుందనీ, ఆ విషయాలు పార్లమెంటుకు తెలియజేయడం జరుగుతుందనికూడా ఆయన అన్నారు.

కాట్రిన్ నూనెపిండి కర్మాగారం విషయంలో విదేశీ సహకారం తీసుకోవడానికి నిర్ణయమైన విషయాన్ని ఆయన ప్రస్తావించాడు.

పోచంపాడుప్రాజెక్టు సాంకేతిక అనుమతి రాలేదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 26

గోదావరి నదిమీద నిర్మించ తలపెట్టిన పోచంపాడుప్రాజెక్టుకు యింకనవరకు సాంకేతిక అనుమతి కేంద్ర ప్రభుత్వం యివ్వలేదని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు (కమ్యూ) అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్బారెడ్డి పై విషయం తెలియజేశారు.

ఈ ప్రాజెక్టుకు ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ప్రాజెక్టుక్రింద చిన్న కాలువ తీయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి సూచించిందనీ, కాని లోగడ సూచించినట్లు పెద్దకాలువ కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందనీ, అందువలననే యింతవరకు సాంకేతిక అనుమతి రాలేదని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. సంప్రదింపులు జరిపిన తరువాత యీ విషయం పరిష్కారం చేస్తామనికూడా చెప్పారు.

కొత్త సంవత్సరంలో పోచంపాడు ప్రాజెక్టుకు కోటి రూపాయలు కేటాయించామని, మార్చిన ప్రాజెక్టు అంచనాలలో చేసిన మార్పులపై కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ కొన్ని వ్యాఖ్యానాలు చేసిందనీ, వీటి విషయమై ప్రభుత్వం పరిశీలిస్తోందనీ చెప్పారు.

ఈ ప్రాజెక్టు కట్టలమూలకింగా మొత్తం 57 గ్రామాలు పూర్తిగానూ, పేరు గ్రామాలు కొద్దిగానూ మునిగిపోతాయని శ్రీ సుబ్బారెడ్డి సమగ్ర ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సత్యాగ్రహం

(1 వ పేజీ తరువాయి)

వెంకటరెడ్డి, షేక్ హుస్సేన్, చల్లా నరసయ్య, ఎం. రామకోటయ్య, పి. పాపిరెడ్డి, బి. వెంకటస్వామి, కె. ఆదెయ్య, యస్. లక్ష్మయ్య.

కృష్ణలంకనుండి సత్యాగ్రహులు తమ్మెట్లతో సత్యాగ్రహం వర్షిల్లాలని బ్యానర్ పట్టుకొని ఉత్సాహంగా గవర్నరుపేట కార్యాలయానికి చేరారు. అప్పటినుండి మొత్తం సత్యాగ్రహులు ఉత్సాహంగా తాలూకా కార్యాలయం చేరారు.

(పి. వి.)

గన్నవరంలో 27 వ తేదీన సత్యాగ్రహం

ఈ నెల 27 వ తేదీన గన్నవరం తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ ఉప్పులేటి ప్రభాకరావుగారి నాయకత్వాన 34 గురు దళంగల గన్నవరం తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిపింది.

ఈ దళం కాపులపాడు నుండి బయలుదేరి దుట్టిగుంట్లు, కానుమోలు, పెరికీడు, జంక్షన్, వీరవల్లి, ఆంపాపురంగ్రామాలమీదుగా ప్రచారం చేసుకొంటూ సుమారు 20 మైళ్ళనడిచి 26 రాత్రికి అత్కూరు చేరుకొన్నది. 27 ఉదయం పురం కాలి నడకను బయలుదేరి 11 గం.లకు గన్నవరం చేరు కొన్నది. శ్రీయుతులు మానికొండ సూర్యారావు, కాట్రగడ్డ పెదవెంకట్రాయుడు గార్లు వీరిని ఆహ్వానించి వీడ్కోలు యిచ్చిన అనంతరం తాలూకా ఆఫీసు ముందు నినాదాలిస్తూ సత్యాగ్రహం సాగించారు.

వీరందరూ మధ్యాహ్నం 2 గం.లకు అరెస్టు చేయబడ్డారు. (వి. వి.)

జపానులో విమానం కూలి 30 మంది మృతి

టోక్యో, ఫిబ్రవరి 27

జపాన్ దక్షిణ ప్రాంతంలోని క్యుషు దీవిలోని విమానాశ్రయంవద్ద ఒకవిమానం కూలి అందులో ప్రయాణం చేస్తున్న 43 గురిలో 30 మంది చనిపోయారని జపాన్ ఫ్రాడ్‌క్రాస్టింగ్ కంపెనీ ప్రకటించింది.

కొన్ని వ్యాఖ్యానాలు చేసిందనీ, వీటి విషయమై ప్రభుత్వం పరిశీలిస్తోందనీ చెప్పారు.

ఈ ప్రాజెక్టు కట్టలమూలకింగా మొత్తం 57 గ్రామాలు పూర్తిగానూ, పేరు గ్రామాలు కొద్దిగానూ మునిగిపోతాయని శ్రీ సుబ్బారెడ్డి సమగ్ర ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నిజామాబాద్ :

40 వేలమంది బీడీ కార్మికుల సమ్మె

బేషరతుగా సమ్మె విరమించాలని లేబర్‌కమిషనర్ సలహా: సమ్మె సాగించడానికి కార్మికుల నిర్ణయం

నిజామాబాద్, ఫిబ్రవరి 26

తమ వేతనాలను హెచ్చించాలని కోరుతూ గత 18 రోజులుగా 40 వేల మంది బీడీ కార్మికులు సమ్మెచేస్తున్నారు. నిన్న లేబరు కమిషనర్ కార్మిక ప్రతినిధులను కలుసుకొని సమ్మెను వెంటనే విరమించాలనీ, ఆ తరువాత తానే వివాదాన్ని పరిష్కరించుతాననీ అన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించవ లేయడానికి బదులు లేబరుకమిషనర్ సమ్మెను విరమించాలన్న లేబరుకమిషనర్ సలహా పట్ల కార్మికులు తమ అసంతృప్తిని ప్రకటించారు.

తమ కోర్కెలు పెరవేరేవరకు సమ్మెను కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారు. నిన్నటిరోజున కార్మికుల కోర్కెలను బలపరుస్తూ బహిరంగసభ కూడా జరిగింది. 4 వేలమంది హాజరయ్యారు. కార్మికసంఘ నాయకులు న్యాయవాదులు శ్రీ అనంతరెడ్డి శ్రీ ప్రభాకర్ కరాల్ల మాట్లాడుతూ ప్రభుత్వాధికారులు వైఖరిని నిరసించారు.

నిజామాబాద్ పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎమ్. రామస్వామి కార్మికుల కోర్కెలను బలపరుస్తూ, ఒక ప్రకటనచేశారు. అన్ని రాజకీయపార్టీలు, ట్రేడ్‌యూనియనులు ఈ సమ్మెను బలపరచాలని కోరారు.

1000 బీడీలకు పట్టణాలలో రు 2-25లకు పల్లెటూళ్ళలో రు 2-12 లకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు.

సీపీఐకి శ్రీయుతులు నాగిరెడ్డి, బి. గోపాలకృష్ణ, వి. వెంకటరామయ్య, వంకాణి నారాయణస్వామి, కొమ్మూరి ప్రభాకర్లను నబ్‌మేజస్

తగిన వసతి సౌకర్యంలేక కేరళ ముఖ్యమంత్రి శంకర్ అనుచరులుసహా ప్రభుత్వ అతిథి భవనంలో ఉండవలసి వచ్చిందని కేరళ శాసనసభలో పెల్లడైంది

నేడే చూడండి!
నెల్లూరు - లీలామహల్ లో
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటలూడా కలదు

Nominated for 5 Academy Awards
BEST PICTURE OF THE YEAR!
DARRYL F. ZANUCK'S
THE LONGEST DAY
with 42 International Stars!
డేరిల్ ఎఫ్ జనక్స్
ది లాంగెస్ట్ డే
హెచ్చింపు రేట్లు
రూ 1-75 0-90, 0-40

విశాఖపట్నం ప్రభాత్ లో
ఫిబ్రవరి 29 విడుదల
కాకినాడ విజయాలో
మార్చి మొదటివారంలో విడుదల
- రామకృష్ణాపిలింస్‌రిలీజ్
విజయా పబ్లిసిటీస్

వ్యవసాయ సరకులకు కనీస ధరలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

ముఖ్యమైన పైరులకు యిప్పుడున్న కనీస ధరలను ప్రభుత్వం ఆదుకొని నిలబెట్టవలసిన ధరలను పునఃపరిశీలించవలసివుందని ఉన్న తాధికారులుకలిగిన వ్యవసాయోత్పత్తి మిషన్ నిర్ణయానికి వచ్చింది.

ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ అధ్యక్షతను మంగళవారంనాడు జరిగిన ఈ కమిటీ సమావేశంలో ప్రభుత్వమే సబ్సిడీ యిచ్చి వ్యవసాయ సరకుల ధరలను నిలబెట్టాలన్న నేటి విధానాన్ని కొనసాగించవలసిన అవసరాన్ని పరిశీలించింది

కనీస ధరలను నిర్ణయించేందుకు ఒక శాస్త్రీయ ప్రతిపాదికను నిర్ణయించాలని ఇందుకోసం అవసరమైన లెక్కలను సమగ్రాన్ని సేకరించాలని ఆ సంఘం భావించింది

జాతీయ ఆదాయం వివరాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

భారతదేశ జాతీయ ఆదాయం 1948 49 ధరల ప్రకారం 1962-63 సంవత్సరంలో 13370 కోట్ల రూపాయలు వుంది

1961 62 లోరు 13060 కోట్లు 1960 61 సంవత్సరంలో 12790 కోట్ల రూపాయలువుంది

1948 49 సంవత్సరం ధరలనుసరించి 1962-63 సంవత్సరంలో తలసరి సగటు ఆదాయం రూ 294 7 లు 1961 62 లో రూ 294 3 లు 1960-61 లో రూ 292 2 లు వుంది

కేంద్ర గణాంకశాఖవారు ఇప్పుడే జాతీయ ఆదాయంపై విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ వివరాలున్నాయి

బొగ్గు వినియోగంపై కంట్రోళ్లు రద్దు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

బొగ్గుతగినంతగా లభ్యం అవుతున్న దృష్ట్యా బొగ్గు వినియోగంపై వున్న కంట్రోళ్ళ నన్నింటినీ ప్రభుత్వం తొలగించుతున్నదని నేడు రాజ్యసభలో ఉప్పు గనులు భారి ఇంజనీరింగ్ శాఖామంత్రి శ్రీ నీ బ్రహ్మణ్యం అన్నారు

రవాణా సౌకర్యం వుంటే ఎక్కడికి పోవాలంటే అక్కడికి బొగ్గును పంపించగలమని కూడా మంత్రి చెప్పారు

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ హుక్కు మందు ప్రాణదానమిచ్చును పిల్లలకు సంతోషంచు కోరింత దగ్గుకు నిరపాయకరమైన మందు 8 ఆమావాస్యలు పోవలయుననియేమీరవద్దు 8 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును
జి ఎస్ స్టియర్స్ & కో,
మద్రాసు

మార్చి 7న దేశవ్యాపిత కార్మిక ప్రదర్శనలు

ఫ్యాక్టరీగేట్లు ఎదుట సాగించుతారని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ప్రకటన

ఇందోర్ ఫిబ్రవరి 26

డిసెంబరు 1963 లో సమర్పించిన 11 కోర్కెలను ప్రభుత్వం అంగీకరించని పక్షంలో మార్చి 7 వ తేదీన దేశ మంతటా వివిధ పరిశ్రమల కేంద్రాలలో పని గంటలకు ముందుగాని తరువాతగాని 15 నిముషాలు ప్రదర్శనలు జరుగుతాయనీ ఆ ఎమ్మట ఎప్రిల్ 6 వ తేదీన 1000మంది కార్మిక ప్రతినిధులు నిరాహారదీక్ష సాగించుతారని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె జి శ్రీవాత్సవనేడిక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు

అప్పుడుకూడా కార్మికుల కోర్కెలను ప్రభుత్వమూ పరిశ్రమల యజమానులు అంగీకరించని పక్షంలో దేశవ్యాపితంగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ పిలుపు యిస్తుందని శ్రీ శ్రీవాత్సవ తెలియజేశారు

ఈ ఆందోళనోద్యమం మొదట దశగా వేలాది కార్మికులు ఫిబ్రవరి 20 22 తేదీలలో నిరాహారదీక్ష సాగించాలు అనుకున్నదానికంటే ఇది చాలా విజయవంతంగా జరిగింది అని శ్రీ శ్రీవాత్సవ అన్నారు

తప్పక చూడండి! 2 వ వారం
విజయవాడ శ్రీవిజయాలో
దారాసింగ్
(పరదేశీమాన్)
దారాసింగ్ రిషి జీవన్ మహాల్సాన్‌లు వసంత్‌సింగ్ (షేరే పంజాబ్)
సౌదాగర్‌సింగ్ హారిక్‌సింగ్

నేటినుండి ప్రారంభం
రాజేశ్వరి కళామందిర్
విశాఖపట్నం
ప్రఖ్యాతిగాంచిన పెన్ పిక్చర్స్ ఖర్నిచర్ సెంచరీ ప్రొజక్టర్లు - పెస్టెక్స్ సౌండ్ సిస్టమ్ - అమర్చబడిన ది
మ్యాట్నీ తోవిడుదల!
గౌరీ ప్రొడక్షన్స్
బంగారుతిమ్మరాజు
(శ్రీవేంకటేశ్వర పూజామహిమ)



తక్కువ ధరలకు లభ్యమయ్యే కార్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

సాధ్యమైనంత త్వరలో తక్కువ ధరల్లో లభ్యమయ్యే మోటారుకార్లు అభివృద్ధికార్యక్రమ విషయమై ప్రభుత్వం తుది నిర్ణయం చేయగలదని నేడు రాజ్యసభలో భారీ యింజనీరింగ్ శాఖామంత్రి శ్రీ నీ బ్రహ్మణ్యం తెలియజేశారు

మోటారు కార్లను తయారుచేసే వారితో ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతున్నదని శ్రీ నీ బ్రహ్మణ్యం చెప్పారు

చిన్నకారును తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన లేదని కూడా ఆయన చెప్పారు

భారతీయనాట్యబృందంలావోస్‌రాజధానివియంతియానేలోఫిబ్రవరి 24న ఒకప్రదర్శనఇచ్చింది

భారత్‌కు సింహళం నిరసన

కొలంబో ఫిబ్రవరి 26

భారత నావిక దళాలకు చెందిన విమానాలు సింహళ ఆకాశ సరిహద్దులను అతిక్రమించినందుకు భారతదేశానికి నిరసన తెలియజేయడానికి సింహళ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

సింహళంలోని భారత హైకమిషనర్‌కు నిరసనను తెలియజేస్తారు

ఈ విషయాన్ని సింహళ ప్రతినిధులు ఎటలో ప్రభుత్వపక్ష సభ్యులొకరు లేవనెత్తారు. రతమాం విమానాశ్రయంలో భారత నావికదళానికి చెందిన ఒక విమానం దిగిందనీ ఆ తర్వాత మరొకటి దిగిందనీ ఆ తరలో వచ్చిన వారి వివరాలను ఆయన సభ దృష్టికి తెచ్చి సింహళ ప్రభుత్వ అనుమతి లేకుండా అలా ఎందుకు దిగవలసివచ్చిందని ఆయన అన్నారు చైనా ప్రధాని ఎంచౌఎన్ ఎర్కటనర్యస్థాన్ ఈ పరిణామం ప్రాముఖ్యత వున్నదిని అన్నారు

50 వ రోజు
జగపతి పిక్చర్స్-
ఆత్మబలం
రచన - త్రిపురనేని మహారథి
సంగీతం కె వి మహాదేవన్
కెమెరా సి నాగేశ్వరరావు
అప్పు ఇ వి సుబ్బారావు
శబ్దగ్రహణం హిరాలాల్
ఎడిటింగ్ సంజీవి
స్టూడియో శ్రీసౌరభి బాదరాబాద్
వాణీ రిలీజ్
REVATHI

నేడు (మ్యాట్నీతో)
చూడండి!
గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు
బంగారు తిమ్మరాజు
(శ్రీవేంకటేశ్వర పూజామహిమ)
నిర్మాణం S. భావనారాయణ
దర్శకత్వం G. విశ్వనాథం
రచన ఆరుద్ర ఉపేంద్ర
సంగీతం కోదండపాణి
కెమెరా పుత్తిరం వేణు + చోప్రా

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాల రావు (అధ్యక్షులు) వీటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విశాఖపట్నం 6